# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | సోమవారం-16- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 20 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## ఉత్తరాఖండ్‌లో ఘోర హెలికాప్టర్ ప్రమాదం

- గుప్తకాశీ నుంచి బయలుదేరిన హెలికాప్టర్
- గౌరీకుండ్ అటవీ ప్రాంతంలో కూలిన హెలికాప్టర్
- ప్రమాదానికి కారణం ప్రతికూల వాతావరణమే?
- సహాయక చర్యల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు
- మృతులంతా విభిన్న రాష్ట్రాలకు చెందినవారే


5లో..



## ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య మూడో రోజు ఘర్షణ

- ఇజ్రాయెల్ దాడులతో టెహ్రాన్ కుదేలైంది
- చిన్నారులతో సహా పౌరుల మృతి
- గ్యాస్, చమురు కర్మాగారాల ధ్వంసం
- బుషెహర్, షహ్రాన్‌లో భారీ నష్టం
- అణు కేంద్రాలపై మరోసారి దాడి
- ఇరాన్ ప్రతీకార దాడులు ప్రారంభం
- హైఫాలో చమురు శుద్ధి కేంద్రం ధ్వంసం
- టెల్‌అవీవ్ విమానాశ్రయం మూసివేత
- బాట్‌యామ్ అపార్ట్‌మెంట్ ధ్వంసం

5లో..



## బనకచర్ల ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు లేఖ

- గోదావరి-బనకచర్ల లింక్‌పై తెలంగాణ ఆందోళన
- ఏపీ ప్రాజెక్ట్ కారణంగా తెలంగాణ హక్కులకు భంగం
- హరీశ్ రావు లేఖలో ఉత్తమ్‌కు అభినందనలు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం కోరండి
- బీఆర్‌ఎస్ పార్టీ తగిన సహకారం అందించేందుకు సిద్ధం
- బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో హరీశ్ రావు
- తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతి రాకపోవడంపై అసంతృప్తి

2లో..



## బాసరలో విషాదం ఐదుగురు భక్తుల మృతి

- బేగంబజార్ నుండి బాసరకు వచ్చిన భక్తులు
- దర్శనం అనంతరం పుణ్యస్నానానికి గోదావరిలోకి
- బోటుపై నది మధ్యలోకి వెళ్లగానే ప్రమాదం
- ఐదుగురు భక్తులు నీటిలో మునిగి మృతి
- గజ ఈతగాళ్ల ప్రయత్నాలు ఫలించలేదు
- మృతదేహాలను బైంసా ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు



నిర్మల్, (తెలంగాణ ముచ్చట్లు)

బాసరలో విషాద ఘటన చోటుచేసుకుంది. గోదావరి నదిలో పుణ్య స్నానికి దిగిన ఐదుగురు భక్తులు మృతి చెందారు. వీరంతా హైదరాబాద్‌లోని బేగం బజార్‌కు చెందిన వారిగా పోలీసులు నిర్ధారించారు.
సీఐ మల్లేష్,ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. బాధిత కుటుంబ సభ్యులు మొత్తం 18మంది అమ్మవారి దర్శనం కోసం

మిగతా 2లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో టెక్ ఆధారిత బోధనకు నాంది

- ఎన్‌జీవోలతో విద్యా శాఖ ఒప్పందం
- ఉచితంగా వీడియో బోధన, కోడింగ్ శిక్షణ
- 540 పాఠశాలల నుంచి 5,000 స్కూళ్లకూ విస్తరణ
- ఖాన్ అకాడమీతో స్టెమ్ శిక్షణ
- బాల సురక్షపై ప్రజ్వల ఫౌండేషన్ కార్యక్రమాలు
- ఫైజామ్ ఫౌండేషన్ కోడింగ్ శిక్షణ లక్ష్యం
- ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ విద్యా ప్రవేశంపై దృష్టి

2లో..



## 7,400 దాటిన యాక్టివ్ కేసులు

న్యూఢిల్లీ( తెలంగాణ ముచ్చట్లు)

దేశంలో కరోనా కేసుల సంఖ్య పెరుగుతోంది. యాక్టివ్ కేసుల 7,400కు చేరింది. గత 24 గంటల్లో 269 కేసులు నమోదు కాగా తొమ్మిది మంది మరణించారని కేంద్ర ఆరోగ్య శాఖ శనివారం తెలిపింది. కర్ణాటకలో అత్యధికంగా ఒక్కరోజులోనే 132 కేసులు నమోదయ్యాయి. గుజరాత్‌లో 79, కేరళలో 54, మధ్యప్రదేశ్‌లో 20, సిక్కింలో 11, తమిళనాడులో 12, హర్యానాలో 9తోపాటు ఇతర రాష్ట్రాల్లో కూడా 24 గంటల్లో యాక్టివ్ కోవిడ్ కేసుల్లో పెరుగుదల నమోదైంది.
అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, లద్దాఖ్, మిజోరం, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌లో కేసులేవీ నమోదు కాలేదని ఆరోగ్య శాఖ తెలిపింది. గత 24 గంటల్లో మహారాష్ట్రలో నలుగురు, కేరళలో ముగ్గురు, రాజస్థాన్, తమిళనాడులలో ఒక్కొక్కరు మరణించారు. జనవరి 1 నుంచి ఇప్పటివరకు మొత్తం మరణాల సంఖ్య 87కు చేరుకుంది. కోవిడ్‌కు అత్యధికంగా ప్రభావితమైన రాష్ట్రంగా కేరళ ఉంది. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 2,109గా ఉంది. తరువాత స్థానాల్లో గుజరాత్ 1,437, ఢిల్లీ 672, మహారాష్ట్ర 613, కర్ణాటక 527, ఉత్తరప్రదేశ్ 248, తమిళనాడు 232, రాజస్థాన్ 180, ఆంధ్రప్రదేశ్ 102 ఉన్నాయి. మణిపూర్, రాజస్థాన్‌లలోనూ కేసులు పెరిగాయి.

## ‘లీడర్’ కార్యక్రమాన్ని ప్రారంభించిన కవిత

- యువత, మహిళలకు రాజకీయ శిక్షణ లక్ష్యం
- ప్రశ్నించే తత్వాన్ని ప్రోత్సహించాలి
- రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా తరగతుల ప్రణాళిక
- ప్రజాప్రతినిధుల విధులపై అవగాహన
- ప్రజాసేవే రాజకీయాల ఉద్దేశ్యం
- మహిళా నాయకత్వ అభివృద్ధికి దారులు
- రాబోయే ఎన్నికల్లో మహిళలకు కీలక పాత్ర
- బీసీ రిజర్వేషన్ల కోసం కవిత ఉద్యమ సంకల్పం

2లో..



## ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర దర్యాప్తు కోరిన ఎంపీ అరవింద్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



ఫోన్ ట్యాపింగ్ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎంపీ అరవింద్ పీటీఐతో మాట్లాడిన సందర్భాన్ని ఎక్స్‌లో షేర్ చేశారు. ‘ కేసీఆర్ ప్రభుత్వంలో నా ఫోన్ ట్యాప్ చేశారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కల్గిస్తున్నాయి. నాపై మానసికంగానే కాదు.. శారీరకంగానూ కేసీఆర్ ప్రభుత్వం దాడి చేయించింది. ఇది రాజకీయ ఎజెండా మాత్రమే కాదు.. ఇది నేరపూరితమైన దాడి. షోన్ ట్యాపింగ్ ద్వారా కేవలం ఫోన్ కాల్స్‌లోకే కాదు బెడ్ రూమ్‌లోకి, బాత్రూమ్‌లోకి చట్టవిరుద్ధంగా చొరబడ్డారు. నాపై వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు ప్రభుత్వ నిఘా వ్యవస్థను ప్రైవేటు నిఘా వ్యవస్థగా వాడుకుంది గత ప్రభుత్వం. ఇది ప్రజాస్వామ్యం జరిగిన దాడిగా చూడాలి. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ఈ విషయంలో చొరవ తీసుకుని కేంద్ర విచారణ సంస్థలతో దర్యాప్తు చేపట్టాలి’ అని అరవింద్ కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధం

- ఎన్నికల షెడ్యూల్‌పై త్వరలో నోటిఫికేషన్
- తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు తర్వాత
- నాయకుల మధ్య సఖ్యత అవసరం
- లోటుపాట్లు సరిదిద్దుకొని సిద్ధం కావాలి
- రైతు భరోసా – కుంటల ప్రాతిపదికన లబ్ధి
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పాటు పూర్తి బాధ్యత



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ నెలాఖరులోపు స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రాబోతుందని అన్నారు. త్వరలో ఎన్నికల తేదీలు ప్రకటిస్తారని చెప్పారు. ఆదివారం మంత్రి పొంగులేటి ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో పర్యటించారు.

మిగతా 2లో..

### నిర్ధేశించిన గడువులోగా భూ సమస్యల పరిష్కారం

7,578 రెవెన్యూ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు స్వీకరణ

6లో..

## అరకపట్టి...! పొలం దున్ని...!!

- కూసుమంచిలో ఏరువాకకు మంత్రి పొంగులేటి శ్రీకారం
- రైతు శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

4లో..



## ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధాన్ని ఆపేస్తా..

వాషింగ్టన్, (తెలంగాణ ముచ్చట్లు)

ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో ఆ రెండు దేశాలూ ఓ ఒప్పందానికి రావాల్సిన అవసరముందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఆ దిశగా తాను ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన మధ్యవర్తిత్వంలో ఎన్నో దేశాల మధ్య శాంతి నెలకొందని చెప్పిన ఆయన.. ఆ క్రెడిట్ మాత్రం తానెప్పుడూ తీసుకోలేదని అన్నారు.

మిగతా 5లో..



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ప్రభుత్వ పాఠశాలల్లో టెక్ ఆధారిత బోధనకు నాంది

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికత (టెక్) ఆధారిత బోధనకు పునాది పడుతోంది. విద్యార్థులకు వీడియో ఆధారిత బోధన, కంప్యూటర్ కోడింగ్, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆరు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ ఎన్జీవోలతో రాష్ట్ర విద్యాశాఖ ఆదివారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. విద్యా రంగంలో నూతన ఒరవడికి నాంది పలికే ఈ ఒప్పందం ద్వారా.. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి (ఇంటర్మీడియట్) వరకు ఉచితంగా అత్యాధునిక బోధన సేవలు అందుతాయని విద్యాశాఖ తెలిపింది. ఎక్‌స్టెప్ ఫౌండేషన్, ప్రజ్వల ఫౌండేషన్, ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, ఫైజామ్ ఫౌండేషన్, ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థలతో ఇందులో భాగస్వాములుగా నిలిచాయని వెల్లడించింది.

**ప్రాథమిక స్థాయి నుంచే ఆధునిక శిక్షణ..**

ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్ .. ఇప్పటికే రాష్ట్రంలోని 540 ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక సేవలు అందిస్తోందని.. త్వరలో 33 జిల్లాల్లోని 5,000కుపైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుందని విద్యాశాఖ తెలిపింది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతోపాటు గణితం సబ్జెక్టులో ప్రాథమిక అంశాలపై శిక్షణ ఇస్తుందని వెల్లడించింది. ఇక అలోక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా సంస్థ 12వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ, క్లాట్ వంటి పోటీ పరీక్షలకు సంబంధించిన ఉచిత శిక్షణ అందిస్తుందని పేర్కొంది. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో పోటీ పరీక్షల దృక్కోణాన్ని కల్పిస్తుందని తెలిపింది.

ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థుల పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) పాఠాలతో శిక్షణను అందిస్తుందని వివరించింది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపింది. షోయబ్‌దార్ నిర్వహిస్తున్న ఫైజామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్‌లో శిక్షణ ఇస్తుందని విద్యాశాఖ వెల్లడించింది. సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ పాఠశాలలకు దూరంగా ఉన్న 16వేల మందిపైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించడం సహబాలికల అక్షరాస్యత, విద్యా అవకాశాల పెంపుపై పని చేస్తుందని తెలిపింది. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, సీఎంవో అధికారులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


# నైపుణ్యాభివృద్ధికి కేంద్రంతో తెలంగాణ భేటీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



రాష్ట్రంలో నిరుద్యోగ యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. తెలంగాణ ప్రభుత్వం నెలకొల్పిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి జాతీయ నైపుణ్య శిక్షణ కింద తోడ్పాటు ఇవ్వాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఆంత్రప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి జయంత్ చౌధరికి సీఎం విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డితో ఆదివారం కేంద్ర మంత్రి జయంత్ చౌధరి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ చర్చించారు. స్కిల్స్ డెవలప్‌మెంట్‌కు తాము తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. రాష్ట్రంలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని జయంత్ చౌధరి సీఎంకు సూచించారు. ఐటీఐలన్నింటికీ ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కేంద్ర మంత్రి సీఎంను కోరారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. తెలంగాణ చేపట్టే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం తరఫున సహకరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసి.. దానికి ఐటీఐలను అనుసంధానిస్తామని కేంద్ర మంత్రికి తెలిపారు. ఐటీఐల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం వెంటనే అధికారులను ఆదేశించారు. ఆధునిక అవసరాలకు తగినట్లు ఐటీఐల్లో సిలబస్‌ను అప్‌గ్రేడ్ చేయాలని.. ఇందుకోసం ప్రత్యేక కమిటీని నియమించాలని అధికారులకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, సీఎంవో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్ రంజన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో జరగనున్న 'కౌశల్ మంథన్' కార్యక్రమంలో కేంద్ర మంత్రి జయంత్ చౌధరి పాల్గొననున్నారు.

# బనకచర్ల ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు లేఖ



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్ట్‌ను కేంద్రం ఆమోదించే లోపే.. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా.. ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లుతుండడం అన్యాయమన్నారు. అయితే రెండు రోజుల క్రితం ఇదే అంశంపై కేంద్ర జలశక్తి మంత్రికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ఆ లేఖలో వ్యతిరేకించడం పట్ల మంత్రి ఉత్తమ్‌ను హరీశ్ రావు పొగడ్తలతో ముంచెత్తారు.

ఏపీ తీసుకుంటున్న చర్యలు.. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతోపాటు నది జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘిస్తుందని.. దీనిపై వెంటనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని.. అలాగే రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ మీకు తోడుగా నిలుస్తుందని ఆ లేఖలో హరీశ్ రావు స్పష్టం చేశారు.

మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుండం.. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండడంతో శనివారం హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఇంకోవైపు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆ క్రమంలో వాటి గురించి ఆయన స్వయంగా కేంద్రం వద్దకు వెళ్లి చర్చిస్తున్నారు. కానీ తెలంగాణలో ఆ పరిస్థితి లేదు. రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణాలకు అనుమతి కూడా తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బనకచర్ల వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)



పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య నాయకులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈరోజు కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. అనంతరం సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. నాయకులు నేతలు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఎన్నికలు రావడానికి మరో 15రోజుల గడువు మాత్రమే ఉందని అన్నారు. కాబట్టి ఆయా గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వాలని సూచించారు. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.

రాబోయే వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట నుంచి ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. సన్నాలకు రైతు బోనస్ వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని చెప్పారు. మీ గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదని.. వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

**రైతులకు ఏరువాక శుభాకాంక్షలు..**

'అమితంగా ప్రేమించే పాలేరు నియోజకవర్గ రైతన్నలు ఏర్పాటు చేసుకున్న ఏరువాక కార్యక్రమంలో పాలుపంచుకున్నాను. ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు ఆహార భద్రత కల్పించే రైతులకు ఏరువాక శుభాకాంక్షలు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న తర్వాత రాష్ట్రంలో అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన ఈనాడు మా ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం ఇస్తోంది. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తోంది. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా అందిస్తున్నాం. గత కేసీఆర్ ప్రభుత్వం వారి స్వార్థం కోసం మొదలుపెట్టిన సీతారామ ప్రాజెక్ట్‌ను వదిలేస్తే, వాటిని పూర్తి చేస్తూ సాగునీరు ఇబ్బందులు లేకుండా ఒక్క ఎకరానికి ఇబ్బంది లేకుండా నీటిని అందిస్తున్నాం. ఆ భగవంతుడి దయతో ఈ సంవత్సరం పదిహేను రోజుల ముందే నైరుతి రుతుపవనాలు పలకరించాయి. వ్యవసాయ సీజన్ కూడా మొదలైంది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**రేపటి నుంచి రైతు భరోసా..**

'ఆనాటి ప్రభుత్వం ఎకరానికి రూ.10 వేలు రైతు బంధు ఇస్తే జూన్ 16 నుంచి వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి పెట్టుబడి కోసం రూ. 12 వేలు మా ప్రభుత్వంలో ఇస్తాం. రాష్ట్ర ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు. ఆనాటి ప్రభుత్వం రూ.17 వేల కోట్లు రుణమాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేసింది. రైతు భరోసా ఇప్పటికే రెండు సార్లు ఇచ్చాం. రేపటి నుంచి మూడోసారి ఇస్తాం. వరి వేస్తే ఉరే అని గత కేసీఆర్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టింది. పేదల, రైతు పక్షపాత ప్రభుత్వంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. అయినా దేశంలో ధాన్యం పండించిన రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. ఉచిత కరెంట్, రైతు భరోసా ,నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నాం. ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తోంది. రాష్ట్రంలో రైతులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడు ఆశీర్వదించాలి' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కోరుకున్నారు.

# 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభించిన కవిత

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. యువతను రాజకీయాల్లోకి రప్పించి, సమాజంలో మార్పు తీసుకురావడానికి అవసరమైన నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత, మహిళలకు తెలంగాణ జాగృతి ఒక రాజకీయ శిక్షణ వేదికగా మారబోతుందని తెలిపారు. రాజకీయాల్లోకి యువత రావడం ద్వారా స్వచ్ఛమైన రాజకీయాలకు నాంది పడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు.

**ప్రశ్నించే తత్వానికి ప్రాధాన్యం**

తెలంగాణ గడ్డ అంటే ప్రశ్నించే తత్వం అని కవిత పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వం మనతో ఆగవద్దని, ముందు తరాలకూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రశ్నించే ఆలోచనలను ప్రోత్సహించడం ముఖ్యమని స్పష్టం చేశారు కవిత. దీని కోసం తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ నెల మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడతాయన్నారు. జులైలో హైదరాబాద్‌లో ప్రారంభించి, ఆగస్టు నుంచి జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంపై ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొనాలని కవిత కోరారు. ఇది ఒక నిరంతర కార్యక్రమంగా కొనసాగుతుందని ఆమె వెల్లడించారు.

**ప్రజాప్రతినిధుల విధులు**

సర్పంచ్ నుంచి మొదలుకుని ఎమ్మెల్యే, ఎంపీ వంటి ప్రజాప్రతినిధుల విధులు, పరిధి, పరిమితులు అందరికీ తెలియాల్సిన అవసరం ఉందని కవిత ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజాసమస్యలను గుర్తించడం, వాటిని పరిష్కరించడం, అభివృద్ధికి నిధులు సాధించడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఉంటే అన్ని దారులు ప్రజాసంక్షేమం వైపు వెళ్తాయని ఆమె అన్నారు.

**యువత పాత్ర**

యువత, మహిళలు, తెలంగాణ వాదాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రతీ ఒక్క నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నామని కవిత పేర్కొన్నారు. చేసే పోరాటాలకు కూడా ఫలితం వచ్చే రోజు వస్తుందని ఆమె చెప్పారు. మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చినందున.. రాబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 33 శాతం మహిళా అభ్యర్థుల నాయకులు కావాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు. డీలిమిటేషన్ తర్వాత తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 153కు పెరుగుతాయని, లోక్‌సభ సీట్లు కూడా పెరుగుతాయని అన్నారు. కాబట్టి, మనం నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకూ ఉద్యమిస్తామని వెల్లడించారు కవిత.


# మూడు రోజులు మోస్తరు వర్షాలు

హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)



రాష్ట్రంలో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ, మధ్య మహారాష్ట్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉంది. ఈ ఉపరితల ఆవర్తనం ఎత్తు పెరిగే కొద్దీ నైరుతి దిక్కుకు వాలి ఉండగా, మరోవైపు వాయవ్య బంగాళాఖాతంలో ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. శనివారం ఉత్తరాంధ్ర తీరం, దాని పరిసర ప్రాంతాల్లోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, తాజాగా వాయవ్య బంగాళాఖాతం దాని పరిసరాల్లో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనంలో విలీనమైంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. దక్షిణ ప్రాంత జిల్లాలతోపాటు ఉత్తర ప్రాంతంలోని కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు, ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని ఉత్తర ప్రాంత జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు సోమవారం కురిసే అవకాశం ఉన్నట్టు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో చాలా చోట్ల సాధారణం కంటే 4డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు వాతావరణ శాఖ అధికారులు చెప్పారు.

# బాసరలో విషాదం ఐదుగురు భక్తుల మృతి



(మొదటి పేజీ తరువాయి)

బాసరకు వచ్చారు. అయితే, దర్శనం అనంతరం పుణ్యస్నానాలు చేసేందుకు బోటుపై గోదావరి నది మధ్యలోకి వెళ్లారు. అక్కడికి వెళ్లగానే ఊహించిన ప్రమాదం జరిగింది.

ఈ ప్రమాదంలో బోటులో ప్రయాణిస్తున్న వారిలో ఐదుగురు నదిలో మునిగిపోయారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న గజఈతగాళ్లు బాధితుల్ని రక్షించే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే బాధితులు మృతిచెందారు. నది నుంచి వెలికి తీసిన మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించి పదవులు ఇస్తుంది

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:



తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ కమిటీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య ముదిరాజ్ ను ప్రకటించడం జరిగింది.ఆదివారం యాదయ్య సన్మాన కార్యక్రమంలో భాగంగా మొదటగా పీర్లగుట్ట లో చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి మార్గ మధ్యలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి, మహాత్మా గాంధీ కి, మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు.నందిమల్ల యాదయ్య సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , ఏఐసిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి , వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పాల్గొనడం జరిగింది.కార్యక్రమంలో

ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ..నందిమల్ల యాదయ్య కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలపరుస్తూ, అధికార పార్టీ మోసాలను ,అవినీతి ని ఎండ కడుతూ పార్టీ ఏ కార్యక్రమం చేయాలని ఆదేశించిన విజయవంతం చేశారని అన్నారు. ఒక వ్యక్తి నిరంతరం పార్టీ కోసం కష్టపడితే పదవులు అవంతట అవే వస్తాయని దానికి ఉదాహరణ నందిమల్ల యాదయ్య అని అన్నారు. పార్టీ తనకేమిచ్చింది అని కాకుండా పార్టీకి నేను ఏమీ ఇవ్వగలను అని తపనతో పార్టీ కోసం కష్టపడితే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో ఉన్నత స్థాయి పదవులు వస్తాయని ఆదిత్య కార్యకర్తలను ఉత్సాహపరిచారు. నందిమల్ల యాదయ్య మాట్లాడుతూ ..1999 నుంచి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యానని అప్పటి నుండి నేటి వరకు చిన్నారెడ్డి సార్, నాయకత్వంలోనే పనిచేశానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేయడం వల్ల పెద్దలు చిన్నారెడ్డి పుణ్యాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యానని సంతోషాన్ని వ్యక్తపరిచారు.సామాజిక న్యాయం ఒక కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అవుతుందని అందుకు ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం కుల గణన, బీసీ రిజర్వేషన్ ను రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలిపారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు పార్టీ కార్యక్రమాలను,ప్రభుత్వపథకాలను ప్రజలకు చేర్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం ఏర్పడినంక నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ 65 వేల ఉద్యోగాలను ఇచ్చామని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని కల్పించామని అన్నారు. రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుకు ఆసరాగా నిలబడ్డామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సన్న బియ్యం సరఫరా చేస్తూ పేదవారి ఆకలిని తీరుస్తున్నామని తెలిపారు. భారతదేశంలోనే కుల గణన చేసిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని పునర్నిర్మించుకోవాలని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గ్రామస్థాయి నుండి బలంగా ఉండాలనే భావనతో కమిటీల పర్యవేక్షణ ఏఐసీసీ నెంబర్లు చూసుకుంటున్నారని అందులో భాగంగా శనివారం తమిళనాడు మాజీఎంపీ, ఏఐసీసీ సెక్రెటరీ గారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లో ఉన్న సమస్యలను పిసిసి అబ్జర్వర్లు తో తెలుసుకుంటూ పార్టీనిబలోపేతం కోసం వచ్చారని తెలిపారు. ఏఐసిసి వాళ్లు కూడా మొదటి నుంచి పార్టీలో కష్టపడ్డ వారికే పదవులు ఇవ్వాలని సంకల్పంతో పనిచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పదవులు ఆశించి పనిచేయవద్దని అంకితభావంతో పార్టీకి పనిచేస్తే పదవులు కచ్చితంగా వస్తాయని తెలిపారు. రేపు జరగబోయే లోకల్ ఎలక్షన్ లో కూడా మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన వారికే ఎంపీటీసీ, జెడ్పిటిసి, సింగల్ విండో, కౌన్సిలర్స్ గా అవకాశం ఉంటుందని అన్నారు. నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పనిచేస్తుందని వెల్లడించారు. లోకల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా ప్రభుత్వ న్యాయవాది అడ్వకేట్ కిరణ్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కమ్మర్ మియా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, వనపర్తి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాముడు,వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు రాములు యాదవ్, గణపురం మండల అధ్యక్షుడు విజయ్ కుమార్,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, సీనియర్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్‌గా నేనావత్ శారద

హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:



ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యుజెఏ) లీగల్ సెల్‌కు అడ్వైజర్‌గా నేనావత్ శారద నియమితులయ్యారు. ఈ విషయాన్ని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమానికి సంబంధించిన లీగల్ అంశాలపై మార్గనిర్దేశం చేయడమే కాక, సంఘానికి చట్టపరమైన సలహాలు ఇవ్వడం ఆమె బాధ్యతలుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంస్థ తరఫున శారదకు శుభాకాంక్షలు తెలిపారు.



## పెద్దమందడి మండల సగర సంఘం అధ్యక్షులుగా దిండు చంద్రశేఖర్

- సగర సంఘం అభివృద్ధికి కృషి చేస్తా
- వెల్టూర్ దిండు చంద్రశేఖర్

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

పెద్దమందడి మండల సగర సంగం (ఉప్పర) మండల అధ్యక్షునిగా వెల్టూర్ గ్రామానికి చెందిన దిండు చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా సగర సంగం పెద్దలు తిరుపతయ్య, పల్లె సత్యనారాయణ, సాగర్ స్వామి, వెంకటస్వామి ఆధ్వర్యంలో సమావేశమై చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా ఆవుల రవి సాగర్, ఉపాధ్యక్షులుగా బీచుపల్లి సాగర్, నాగేంద్ర సాగర్, కోశాధికారిగా బిసన్న సాగర్ లాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దిండు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సగర సంగం సభ్యుల సహకారంతో సగర సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి సగర సంఘం సభ్యులు ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సగర సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెద్దలు తిరుపతయ్య, పల్లె సత్యనారాయణ, సాగర్ స్వామి, వెంకటస్వామి, పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి, రాధాకృష్ణ, సూరం ప్రభాకర్, వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, వివేక్, మిల్లర్ రాజు, సగర సంఘం సభ్యులు, పాల్గొన్నారు.



## అల్వాల గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా వెంకట్ రాములు

- జూలై 7న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి
- కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

పెద్దమందడి మండలం అల్వాల గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా వెంకట్ రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నిక జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కొమ్ము చెన్నకేశవులు మాట్లాడుతూ.. జులై 7 వ తేదీన, ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో, పెద్ద ఎత్తున జెండావిష్కరణలు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పిలుపునిచ్చారు. అల్వాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాదిగల చైతన్య సమావేశం జర్నలిస్ట్ ఎస్. మన్నెం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పాల్గొని మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ కాలంగా కొనసాగిన ఉద్యమం అంతిమంగా విజయం సాధించిందని అన్నారు. మంద కృష్ణ మాదిగ గారి పోరాటం వల్ల ఎస్సీ రిజర్వేషన్లలో 9% వాటా మాదిగలకు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వెంకట్ రాములు, ఎస్.మన్నెం, సింగిరెడ్డి గట్టన్న,సింగిరెడ్డి పెంటన్న, వెంకటన్న, బుచ్చన్న, కృష్ణయ్య, లక్ష్మయ్య, రామచంద్రయ్య, ఉమేష్, మనేందర్, సురేష్, మైబు, రాజు, బాలస్వామి, నాగరాజు, ఆంజనేయులు, నరసింహ, గోకరయ్య,మేస్త్రి కొండన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డు గ్రహీత మద్దాలి వెంకటేశ్వరరావును సన్మానించిన చిన్నారెడ్డి

వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:

వనపర్తి జిల్లా వాసి, సీనియర్ జర్నలిస్టు మద్దాలి వెంకటేశ్వరరావు నిర్మించిన చదువుకోవాలి అనే సినిమా కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రదానం చేసింది . గద్దర్ అవార్డు ప్రధానం చేయటంతో వనపర్తిలో ఆదివారం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గద్దర్ అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు ను తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన మద్దాలి వెంకటేశ్వరరావు గ్రామీణ ప్రాంతాల్లో విద్య వ్యాపి కోసం సినిమా నిర్మించారుప్రతిష్టాత్మకమైన గద్దర్ అవార్డును శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. వనపర్తి జిల్లా వాసికి తొలిసారి ఈ అవార్డు రావడం పట్ల చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లలకు సంబంధించిన విద్య బోధనపై మద్దాలి వెంకటేశ్వరరావు సామాజిక బాధ్యతతో చదువుకోవాలి పేరుతో సినిమాను నిర్మించారు. ఈ సినిమా ఆర్థికంగా విజయం సాధించదని తెలిసినప్పటికీ సామాజిక దృక్పథంతో వెంకటేశ్వరరావు ఈ సినిమా ను నిర్మించారని చిన్నారెడ్డి వివరించారు. సినీ నిర్మాతగా ఈ అవార్డు వెంకటేశ్వరరావుకు దక్కటం పట్ల జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, గవర్నమెంట్ ప్లీడర్ కిరణ్ కుమార్, 23 వ వార్డు అధ్యక్షుడు నందిమల్ల రాము, పెద్దమందడి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే మేఘా రెడ్డి ని కలిసిన మద్దిగట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. నూతనంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన చిన్న మొగులయ్యను ఎమ్మెల్యే మేఘారెడ్డి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ...గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటు వంటి అభివృద్ధి సంక్షేమా పథకాలను ముందుకు తీసుకెళ్ళాలి.రాబోవు స్థానిక ఎన్నికలలో మద్దిగట్ల గ్రామ యువత కష్టపడి పని చేయాలని అన్నారు.వనపర్తి నియోజకవర్గంలో మద్దిగట్ల యూత్ ఆదర్శంగా నిలవాలని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్,మాజీ సర్పంచ్ పుట్టమోని నారాయణ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న మోగులయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు రత్నం వెంకటేష్ గౌడ్,మేకల రాము,బాలకృష్ణ గౌడ్,రాము తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- కరపత్రం ఆవిష్కరించిన నాయకులు

వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:



ఈ నెల 29, 30 తేదీలలో వరంగల్ పట్టణం లో జరగనున్న నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ హనుమకొండ జిల్లా కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ప్రజా ఫ్రంట్ నేతలు కరపత్రం ఆవిష్కరించారు.

ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో 2010 అక్టోబర్ 9న ఏర్పాటైన టిపిఎఫ్, గత పదిహేనేళ్లుగా ఆదివాసీలు, దళితులు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, మైనారిటీలు, విద్యార్థులు, రైతులు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రధాన ఎజెండాగా పెట్టుకుని, వాటి పరిష్కారానికి పోరాడుతోంది.

టిపిఎఫ్ వ్యవస్థాపకులు అమరులైన ప్రజా నాయకులు గద్దర్, ఆకుల భూమయ్య, మద్దిలేటి వంటి నేతలు నెలకొల్పిన సిద్ధాంతాలను ఆధారంగా చేసుకుని, ఉద్యమం నిరంతరం ముందుకు సాగుతోంది. పాలక పార్టీలు రాజ్యాంగాన్ని నమ్ముతామని చెబుతూ అధికారం లోకి వచ్చి, తర్వాత మాత్రం ప్రజల సమస్యలను లెక్కచేయకుండా అధికారం వలే దోపిడీకి పాల్పడుతున్నాయన్నది నేతల ఆరోపణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ - రాజ్యాంగ పరిధిలో పరిష్కారం కావాల్సిన ప్రజల సమస్యలు శ్రద్ధాపూర్వకంగా పరిష్కరించని పాలకులు, ప్రశ్నించే ప్రజలను సంఘవిద్రోహ శక్తులుగా చిత్రీకరిస్తున్నారని, టిపిఎఫ్ వంటి ఉద్యమ సంఘాలను చట్టవ్యతిరేక సంస్థలుగా ముద్ర వేస్తూ నిర్భందానికి గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రజా ఉద్యమాలు సామాజిక దోపిడీ ఉండేంతకాలం కొనసాగుతాయని, టిపిఎఫ్ వంటి సంఘాలు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తాయని స్పష్టం చేశారు.

మహాసభల విజయానికి ప్రజాస్వామిక వాదులు, కార్మికులు, విద్యార్థులు, సమాజ హితైషులు సహకరించాలని, హార్దికంగా, ఆర్థికంగా ముందుకు రావాలని నేతలు పిలుపునిచ్చారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం, రాష్ట్ర కోకన్వీనర్లు సంజీవ్ రావు, అంబటి అంబన్న, వరంగల్ -హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు పాకాల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కడమంచి యాకన్నా, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చార్వాక, టీఏకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు, టిపిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సోమన్న, కొండబోయిన రవి, భువన్, కవిత, బాబు, ప్రభాకర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తులసిని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

పెద్దమందడి మండలం అల్వాల గ్రామనికి చెందిన పద్మ మన్నెంకొండ కూతురు పెద్దమందడి ప్రభుత్వ కళాశాలలో చదువుతూ ఇంటర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. నిరుపేద కుటుంబంలో పెరిగి పెద్దమందడి ప్రభుత్వ కళాశాలలో హెచ్ ఈ సి గ్రూపులో అత్యుత్తమ మార్కులు సాధించినందుకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్న కేశవ్ ఆధ్వర్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తులసి నీ శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు వారు మాట్లాడుతూ... భవిష్యత్తులో మంచి ఉన్నత చదువులు చదివి ఎదగాలని కోరారు .ఈ సన్మాన కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు, గ్రామ అధ్యక్షులు వెంకట్ రాములు,నాగరాజు, మన్నె,రాములు,ఆంజనేయులు,మనేందర్,మైబు,ఉమేష్,పద్మ,మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి..

### మునగ సాగుకు ప్రోత్సాహం..

వ్యవసాయరంగం పై ప్రత్యేక దృష్టి సారించి రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కలెక్టర్ వివిధ మార్గాలను అన్వేషించారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ అనేక మండలాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడి, అధిక ఆదాయాన్ని అందు కోవచ్చని రైతులకు తెలియజేస్తూ చైతన్యపరిచారు. మునగ సాగు వల్ల లాభాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించి రైతులను అధికంగా అభివృద్ధి పరిచేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకూడదని అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేస్తూ పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను చైతన్యవంతులని చేస్తున్నారు.

# కలెక్టర్ నాయకత్వంలో

# భద్రాద్రి కొత్తగూడెం అభివృద్ధి బాటలో...

## వివిధ రంగాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాలనలో తనదైన శైలితో ఉత్తమంగా.. ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ.. ప్రజలకు సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈనెల 16వ తేదీ నాటికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్పెషల్ స్టోరీ.**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

2024 జూలై 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి జిల్లా అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో శ్రీకారం చుట్టారు. పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే.. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా. పకడ్బందిగా సమర్థవంతమైన పాలనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. జిల్లా పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వ్యవసాయం, విద్య మరియు వైద్య వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

**చేపల పెంపకం తో మారుమూల గ్రామాల్లో వెలుగు.**

చేపల పెంపకాన్ని కేవలం చెరువులకే పరిమితం చేయకుండా, వ్యవసాయ క్షేత్రాల్లోని ఫామ్ పౌండ్లలో చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇది జిల్లా వ్యవసాయ విధానాల్లో సమగ్ర వ్యవసాయాన్ని (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్) ప్రోత్సహించేందుకు తీసుకున్న వినూత్న నిర్ణయంగా నిలిచింది.

ప్రతి రైతు పొలం వద్ద ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ గుంతలను కేవలం సాగునీటి ఉద్దేశానికే కాకుండా, చేపల పెంపకానికి ఉపయోగించాలనే ఆలోచనతో కలెక్టర్ కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం, ఆహార భద్రత, మరియు వ్యవసాయ ఖర్చుల్లో తగ్గుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వ్యవసాయ క్షేత్రాలలో అంతర్ పంటగా ఫామ్ పౌండ్ ఇళ్లలో చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పలు యూనిట్లను స్థాపించి నిరూపించారు.

**ప్రకృతి వ్యవసాయానికి నూతన చైతన్యం.**

జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి నూతన దిశను అందిస్తూ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా బయోచార్ తయారీని ఆచరణలో చూపించి రైతులకు ప్రేరణ ఇస్తున్నారు. సేంద్రియ పద్ధతుల్లో మట్టికి పోషకాలు అందిస్తూ దిగుబడులు పెంచే బయోచార్ తయారీ పద్ధతులపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించి రైతులకు వివరించిన కలెక్టర్, ప్రకృతి వ్యవసాయాన్ని ఆశ్రయించి రైతులు ఆర్థికంగా ముందుకు సాగాలని దృఢ సంకల్పాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పద్ధతులపై రైతుల్లో అవగాహన పెరిగేలా చర్యలు చేపట్టారు. జిల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ఇది కీలకంగా మారుతోంది. సహజ వనరుల వాడకంతో పాటు వ్యయాన్ని తగ్గించడంలో బయోచార్ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

***ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ**

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి కలెక్టర్ స్వయంగా రాత్రి బస మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తానే స్వయంగా ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడానికి గాను జిల్లాలో మూడు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం లో కీలక పాత్ర పోషించారు.

**గిరిజన జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత మెరుగుపరిచే దిశగా అడుగులు.**

మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు సమగ్ర వైద్యం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, అందుబాటులో ఉన్న వసతులపై సమీక్షలు చేపడుతున్నారు. వైద్య సేవల నాణ్యత మెరుగుపరచే దిశగా అవసరమైన ఆధునిక వైద్య పరికరాల సమకూర్పుపై దృష్టి సారించారు.

అత్యాధునిక సాంకేతిక పరికరాలు, డయాగ్నస్టిక్ సదుపాయాలు, వంద పడకల ఆసుపత్రుల నిర్మాణాలకు అనుమతులు, అత్యవసర వైద్యం కోసం అవసరమైన వాహనాలు వంటి సదుపాయాలను ఆసుపత్రులకు అందించేలా చర్యలు చేపట్టారు. ప్రతి ఒక్క రోగికి సరైన సేవలు అందేలా వైద్య సిబ్బందికి మార్గనిర్దేశం చేసి, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేశారు.

జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు కలెక్టర్ చూపుతున్న చొరవ గిరిజనులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణను అందించేందుకు దోహదపడుతోంది.

**పర్యావరణ పరిరక్షణ - ఔషధ మొక్కలపై ప్రజలకు అవగాహన.**

పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యాచరణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కళాశాలల్లో ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో తులసి, రణపాల, వెలగ, ఉసిరి వంటి ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలు నాటేందుకు ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణతో పాటు విద్యార్థులు, చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నారు.

ప్రతి విద్యాసంస్థలో క్రమంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నది కలెక్టర్ ఉద్దేశం. విద్యార్థులకు ఔషధ మొక్కల గురించి అవగాహన కల్పించేందుకు గాను పాఠశాలల్లో సీడ్ బ్యాంకులను ఏర్పాటు చేసి విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే జిల్లావ్యాప్తంగా వనమహోత్సవంలో పెద్ద ఎత్తున ప్రజలకు ఉపయోగపడే మొక్కలను మాత్రమే నాటటానికి సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ఆసక్తి పెరిగి, ఆచరణాత్మకంగా ప్రకృతి పరిరక్షణ పట్ల చొరవ పెరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యభద్రతకు కూడా ఒక శుభ సంకేతంగా నిలుస్తుందని జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.

**జాతీయ గుర్తింపు దిశగా జిల్లా.**

జిల్లాలో భౌగోళిక శాస్త్రం పై ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే మూడవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ జిల్లా భద్రాద్రి జిల్లాకు మంజూరు కావడం లో ఆయన తీసుకున్న చొరవ ప్రశంసనీయమైనది. ఇది భవిష్యత్తులో విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందించేలా మారనున్నది.

**ఇంకుడు గుంతల ఉద్యమం - దేశం మొత్తం జిల్లా వైపు చూసేలా చేసింది.**

కేవలం ఆదేశాలిచ్చే స్థాయిలో పరిమితం కాకుండా జిల్లా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి, మట్టి మోసి, ప్రజల మధ్య పనిచేయడం ద్వారా ఒక ఉదాహరణగా నిలిచారు.

అధికారులే కాదు, ప్రజలందరూ కలెక్టర్ ఆదర్శాన్ని అనుసరించి, పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణంలో పాలుపంచుకున్నారు. ఈ ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించే దిశగా పటిష్టమైన అడుగులు వేసింది.

ఈ ప్రజాప్రేరిత ఉద్యమం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. భద్రాద్రి జిల్లా ఇంకుడు గుంతల నిర్మాణంలో భద్రాద్రి మోడల్ గా నిలిచింది.

పేదలకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలితం. పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా ప్రత్యేక కృషి చేశారు. ఆయన పర్యవేక్షణలో అన్ని సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా కొనసాగి, పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయివరకు తనిఖీలు నిర్వహిస్తూ, పథకాల అమలు పురోగతిని స్వయంగా సమీక్షించారు. అన్ని పథకాల్లో అక్రమ లబ్ధిదారులను తొలగించి, అర్హులైన పేదల వివరాలను అప్‌డేట్ చేయడం ద్వారా వాస్తవంగా అవసరమైన వారికి మేలు చేకూరేలా చేశారు.

ప్రతి ఒక్క పథకంపై ప్రత్యేక దృష్టి పెట్టిన కలెక్టర్, అధికారులతో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సంక్షేమ పథకాల ఫలాలను నిస్వార్థంగా ప్రజలకు అందించారు. ఈ చర్యల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వాస్తవమైన మార్పులు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారు.

**జిల్లాలో మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం ప్రారంభం .**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో మరో వినూత్న అధ్యాయం ప్రారంభమైంది. పర్యావరణహితం మరియు తక్కువ వ్యయంతో నిర్మాణాలు చేపట్టే దిశగా జిల్లాలో ప్రయోగాత్మకంగా మట్టి నుండి ఇటుకలు తయారీ చేపట్టారు. ఈ ఇటుకలను వినియోగించి కొన్ని ప్రహరీ గోడల నిర్మాణం విజయవంతంగా పూర్తి చేశారు.

ఈ ప్రాజెక్టు తొలి దశ విజయవంతం కావడంతో, రానున్న సంవత్సరంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. దీనివల్ల నిర్మాణ వ్యయం తగ్గుతుండగా, స్థానిక వనరులను వినియోగించడం ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి.



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందు చూపుతో చేపట్టిన ఈ కార్యక్రమం పాఠశాలల భద్రత, సౌందర్యానికి తోడ్పడడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఉదాహరణగా నిలుస్తోంది.

ఈ విధంగా, ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, స్థానిక స్థాయిలో లభ్యమయ్యే మట్టిని సద్వినియోగం చేస్తూ, కొత్త తరం నిర్మాణాలకు మార్గం వేస్తూ జిల్లా మరో ముందడుగు వేసింది.

**గిరిజన సంస్కృతి చాటిన "ఏరు ఫెస్టివల్ "**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక విలువలు ప్రపంచానికి పరిచయం చేసే విధంగా "ఏరు ఫెస్టివల్" ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా గిరిజన తెగల జీవన విధానాన్ని, పాటలు, నృత్యాలు, హస్తకళలు, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించే అవకాశం లభించింది.

ఈ వేడుకలో స్థానిక గిరిజనులు తమ పరంపరాగత దుస్తుల్లో పాల్గొని, తమ ఆరాధ్య దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. పర్యాటకులను ఆకర్షించేలా స్టాల్స్, ప్రదర్శన మండపాలు ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన జీవన శైలి పై విశేష అవగాహన కలిగించారు.

కలెక్టర్ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, గిరిజనుల విలువైన ఆచారాలను విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం అభినందనీయం. జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయికి గిరిజన సంప్రదాయాలను తీసుకెళ్లే దిశగా ఇది ఒక ముందడుగుగా నిలిచింది.

జిల్లా అభివృద్ధే లక్ష్యంగా నిరంతరంగా పని చేస్తూ, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి తక్షణమే పరిష్కారం చూపే విధంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రతిరోజూ 24 గంటలూ అందుబాటులో ఉంటూ, అత్యవసరాలపై తక్షణ స్పందన, అధికార యంత్రాంగం పట్ల సమన్వయం, ప్రజల బాగుపై ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీ పర్యవేక్షణతో పాటు, ప్రతి శాఖ పనితీరును నిరంతరం సమీక్షిస్తూ జిల్లా అభివృద్ధిని నడిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజల అభ్యర్థనలపై స్పందిస్తూ వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఈ విధంగా ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా శ్రమిస్తున్న కలెక్టర్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.



# అరకపట్టి...! పొలం దున్ని...!!

- **కూసుమంచిలో ఏరువాకకు మంత్రి పొంగులేటి శ్రీకారం**
- **రైతు శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

రైతుల శ్రేయస్సు కోసం పాటుపడే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజవర్గం పర్యటనలో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన ఏరువాక కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభించారు. అరక పట్టి పొలం దున్నారు. రైతు సోదరులకు, మహిళా కూలీలకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఈ ఏడాది మంచి వర్షాలు పడి పాడిపంటల ఎగుమతిలో తెలంగాణ దేశంలోనే అగ్ర స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.



# చలో ఈదుమూడిని జయప్రదం చేయండి

- **జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు ఉద్యమం.**
- **తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ.**

**-హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి 31 ఏళ్లు అవుతున్న సందర్భంగా జులై 7 2025 న మాదిగ అమరవీరులను స్మరించుకునేందుకు చలో

ఈదుమూడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగ అన్నారు. ఆదివారం హైదరాబాద్ కోఠిలోని బీసీ సాధికారత భవన్లో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏళ్ల నిర్విరామ పోరాటం అమరుల త్యాగాల తోనే తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ జరిగిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో మాదిగల సాధికారతకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై దాడుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ గా దళితులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు సాధనతో పాటు జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి జర్నలిస్టుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలన్నారు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల్లో ప్రభుత్వం మాదిగ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైలారపు ప్రేమ్ కుమార్, రాష్ట్ర నాయకులు బొట్ల సదానందం, లంక స్వామి, సీరిసిల్ల అనిల్ కుమార్, మ్యాతరి దాసు, ఒగ్గు సోమయ్య, నాగరాజు, సుమన్ లు మాట్లాడారు.




# సమ్మర్ కోచింగ్ క్యాంపులో బాస్కెట్ బాల్ నెంబర్ వన్

- **జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంస్థ వారు నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో బాస్కెట్బాల్ క్రీడ అగ్రస్థానం లో నిలిచిందని ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి సునీల్ రెడ్డి అన్నారూ బాస్కెట్బాల్ వేసవి శిక్షణ శిబిరాలు ముగింపు సంబరాల సందర్భంగా ఆయన ముఖ్యఅతిది గా పాల్గొన్నారు. డిసిప్లిన్ లోమరియు సంఖ్యా పరంగా బాస్కెట్బాల్ క్రీడకారులు తమ ఉనికిని చాటుకున్నారు అని క్రీడాకారుల సంఖ్య ఎక్కువగా ఉండటం తో ఉదయం నాలుగు విడతలు సాయత్రం ఆరు విడతలు గా విభజించవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. జిల్లా బాస్కెట్బాల్ బాధ్యులు బాస్కెట్బాల్ రమణ యాదవ్ మాట్లాడుతూ తల్లి తండ్రులు ఒక్క వేసవి కాలంలో మాత్రమే కాక ప్రతి రోజూ శిక్షణ కు పంపించాలని ప్రతి ఒక్కరూ స్పోర్ట్స్ కోట రిజర్వేషన్ ను ఉపయోగించుకోవాలని ఆయాన కోరారు అనంతరం జరిగిన క్యాంప్ ఫైర్ లొ క్రీడాకారులు తల్లి తండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





# తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక చీఫ్ ఎడిటర్ నివాసంలో ఘనంగా ఫాథర్స్ డే వేడుకలు

- ఫాథర్స్ డే వేడుకల్లో భావోద్వేగభరితమైన క్షణాలు
- కేకులు కోసి ఘనంగా జరుపుకున్న ఫాథర్స్ డే వేడుకలు

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక సంపాదకులు(చీఫ్ ఎడిటర్ ) బొల్లెపాక రాజేష్ నివాసంలో ఫాథర్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. హన్మకొండ ప్రశాంత్ నగర్‌లోని ఆయన నివాసంలో కుమార్తె అమూల్య తన తండ్రితో కలిసి కేకు కోయించి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా కుటుంబసభ్యులందరి మధ్య ఆనందభరిత వాతావరణం నెలకొంది. అంతకుముందు రాజేష్ తన స్వగ్రామంలో నివాసం ఉంటున్న తల్లిదండ్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన తండ్రి బొల్లెపాక యాదగిరితో కలిసి కేకు కోయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు.

**ఈ సందర్భంగా బొల్లెపాక రాజేష్ మాట్లాడుతూ...**
**"తండ్రిగా పిలిచే ప్రతి క్షణం జీవితంలో ఎన్నటికీ మరిచిపోలేని అనుభూతి. సంతానంతో గడిపే ప్రతి క్షణం దేవుని వరంగా భావిస్తున్నాను. నన్ను ఈ లోకానికి పరిచయం చేసిన తల్లిదండ్రులందించిన ప్రేమ, విద్య, జీవనవిధానం నన్ను మానవుడిగా తీర్చిదిద్దాయి. వారు నేర్పిన విలువలే నా జీవితానికి మార్గదర్శకాలుగా నిలిచాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక ఎండి బొల్లెపాక శ్రీలేఖ, బాబామ్మ, రమేష్, తనుశ్రీ, భవ్యశ్రీ, రజిని, జెస్సి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.**





# పితృదేవుని దర్శనం..!

**(ఫాదర్స్ డే సందర్భంగా...)**

నీవు నివసించే గృహం...
ఆయన స్వప్న సౌధం..!

నీవు ధరించిన వస్త్రం...
ఆయన శ్రమశక్తికి చిహ్నం..!

నీవు తినే కంచం
నీవు నిద్రించే మంచం
ఆయన కలల ప్రపంచం..!

నీవు చదివిన చదువు
నీవు పొందిన ఉద్యోగం
నీ వివాహ మహోత్సవం
నీవు నిర్మించుకున్న జీవితం
ఆయన త్యాగాల తోరణం...!

నీవు చూసే టీవీ...
ఆయన తపనల తెర...
నీవు కూర్చున్న కుర్చీ...
ఆయన కన్నీటి కంచె...
నీ చేతిలో సెల్ ఫోన్...
ఆయన శ్రమ రింగ్‌టోన్...
నీవు నడిపే ఖరీదైన కారు...
ఆయన కలల రథయాత్ర...
నీకు సేవలందించే కంప్యూటర్...
ఆయన మేధోమణిమయ మకుటం..!

ఒక్కసారి నీగుండెలపై
చెయ్యేసి చెప్పు బిడ్డా..!
నీ మొదటి గురువు ఎవరో..?
నిత్యం నీతో నిలిచిన ఆ నీడ ఎవరో ..?
నీ ముందున్న ఆ ప్రత్యక్ష దైవం ఎవరో.. ?
నీ తప్పుల్ని దిద్దిన ఆతీర్థ యాత్రికుడెవరో?

నీ కాలేజీ ఫీజులకై
"అప్పుల అగ్నిలో "దూకిందెవరో..?
నీ నవ్వులకోసం
వెచ్చని కన్నీళ్లను త్రాగిందెవరో..?
నీ బంగారు భవిష్యత్తు
చిత్రాన్ని శ్రమ కుంచెతో గీసిందెవరో..?

నలుగురిలో నీ గౌరవానికి
సభ్య సమాజంలో
నీ గుర్తింపుకు మూలమెవరో..?
నీవు విజయ శిఖరాలు చేరే
దారిలో ఆరక వెలిగిన ఆదీపమెవరో..?

ఒక్కసారి ఆంజనేయునివై
నీ గుండెను చీల్చిచూడు బిడ్డా...
కోర్కెలు తీర్చే కోదండరామునిలా
దర్శనమిచ్చేది నీ తండ్రి ప్రతిరూపమే..!

అట్టి తండ్రి పాదారవిందాలకు మ్రొక్కి...
నిత్యం దైవంలా" పూజించు...బిడ్డా ఇక
నీ జన్మ ధన్యమే...నీకు దక్కు పుణ్యమే..!



# పిచ్చికోపంతో రెచ్చిపోకు...మిత్రమా..!

**నేడు పిచ్చికోపంతో
రెచ్చి పోతావ్...

రేపోమాపో
నీ అంతరంగాన చెలరేగి
దహించే ఆలోచనల
అగ్నిజ్వాలల్లో
దగ్ధమైపోతావ్...
పిచ్చివాడవైపోతావ్...
చచ్చిపోతావ్...
ఏం లాభం...? మిత్రమా...

నేడు పిచ్చికోపంతో
రెచ్చి పోతావ్...
నిన్నటి వరకు
నీ ప్రాణస్నేహితుడని
నేడు బద్ధ శత్రువని
కడుపులో కక్ష పెంచుకుని
పీక నొక్కేస్తావు ప్రాణాలు తీస్తావ్...
కసితీరా పాతాళానికి తొక్కేస్తావ్...

రేపోమాపో
నీ మనస్సాక్షి మంటల్లో
పడి మాడి మసైపోతావ్...
మానసిక రోగివైపోతావ్...
మాయమైపోతావ్...
ఏం లాభం..? మిత్రమా...

"నీ కోపమే నీకు శత్రువు
"నీ శాంతమే నీకు రక్ష
"నీ దయ నీకు చుట్టంబౌ "...
అన్న వేమన్న పద్యం వేలసార్లు
చదివి ఏం లాభం..? మిత్రమా...

అంతరంగంలోని
కామ క్రోధ లోభ మోహ మద
మాత్సర్యాలను అరిషడ్వర్గాలను
నీ అదుపులో ఉంచుకోకపోతే...
ఏం లాభం...? మిత్రమా...

అన్నీ చిక్కులే చింతలే చీకట్లే...
నీ జీవితమంతా తీరని ఇక్కట్లే...
అందుకే...
ఓ మిత్రమా...నా ప్రియ నేస్తమా...
వద్దు వద్దు కోపం క్రోధం కసి కక్ష
వద్దు ...
శాంతం సహనం సమాధానమే
ముద్దు...**



రచన:
కవిరత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోవలయ్య
కూకట్లపల్లి ,
అత్తాపూర్, హైదరాబాద్

# ఉత్తరాఖండ్‌లో ఘోర హెలికాప్టర్ ప్రమాదం





**ఉత్తరాఖండ్**
అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం నుంచి కోలుకోకముందే.. మరో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఉత్తరాఖండ్‌లో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. హెలికాప్టర్ కూలిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న ఏడుగురు మృతి చెందారు. సదరు హెలికాప్టర్ డెహ్రాడూన్ నుంచి కేదార్‌నాథ్ వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది.
వివరాల ప్రకారం.. ఉత్తరాఖండ్‌లో ఆదివారం ఉదయం హెలికాప్టర్ కూలిపోయింది. ఆర్యన్ ఏవియేషన్‌కు చెందిన హెలికాప్టర్ ఆదివారం తెల్లవారుజామున 5:20 గంటలకు గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. హెలికాప్టర్ గౌరీకుండ్ అటవీ ప్రాంతంలో కూలిపోయింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో హెలికాప్టర్‌లో ఏడుగురు ఉండగా.. పైలట్‌తో సహా అందరూ మృతిచెందారు. అయితే, ప్రతికూల వాతావరణం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. ఘటనా స్థలానికి చేరుకున్న ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు.. సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. వీరంతా ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన వారిగా గుర్తించారు.

# ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధాన్ని ఆపేస్తా..

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ మేరకు తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. కేవలం తన వల్లనే నెల రోజుల క్రితం భారత్‌పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని మరోసారి గొప్పలు చెప్పుకొన్నారు. అయితే, ట్రంప్ వ్యాఖ్యలను భారత్ కొట్టిపారేసిన సంగతి తెలిసిందే.
ప్రతి వివాదం తన వల్లే పరిష్కారమైందంటూ ప్రగల్భాలు పలికే ట్రంప్.. తాజాగా ఇజ్రాయెల్ఇరాన్‌ల ఉద్రిక్తతలు తగ్గితే దాన్ని తన ఖాతాలోనే వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం ఆత్మరక్షణకోసమే ఇజ్రాయెల్‌పై దాడులు చేశామని, ఆ దేశం సైనిక చర్యను నిలిపివేస్తే.. తాము కూడా ప్రతిదాడులు ఆపేస్తామని ఇరాన్ ప్రకటించిన కొద్ది సేపటికే.. ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. అంతకు కొద్దిసేపటి ముందే ఇరాన్ హెచ్చరిస్తూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ దాడులతో అమెరికాకు ఎలాంటి సంబంధం లేదని, అయినా లెక్క చేయకుండా అమెరికాపై దాడికి తెగబడితే కనీవినీ ఎరుగని రీతిలో టెహ్రాన్‌పై విరుచుకుపడతామని హెచ్చరించారు.



తాజాగా ఆ రెండు దేశాల మధ్య సంధి కుదురుస్తానని మరోసారి గొప్పలు చెప్పుకున్నారు. తాను తొలిసారి అధ్యక్షుడిగా పని చేసిన సమయంలో సెర్బియాకొసోవో, ఈజిప్ట్ ఇథియోపియా మధ్య వివాదాలను పరిష్కరించినట్లు చెప్పుకొచ్చారు. అలాగే ప్రస్తుతం ఇజ్రాయెల్ఇరాన్ మధ్య కూడా త్వరలోనే శాంతి ఒప్పందం ఏర్పడుతుందన్నారు. దీని కోసం ఇప్పటికే చాలా సమావేశాలు నిర్వహించానని, పలువురితో సంప్రదింపులు జరిపానని రాసుకొచ్చారు.

# ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య మూడో రోజు ఘర్షణ




ఇజ్రాయెల్, ఇరాన్ ఆదివారం వరసగా మూడో రోజూ పరస్పరం భీకర దాడులు చేసుకున్నాయి. ఇరాన్ రక్షణ శాఖ ప్రధాన కార్యాలయంతో పాటు గ్యాస్, చమురు శుద్ధి కర్మాగారాలపై ఇజ్రాయెల్ భారీగా దాడులు చేసింది. క్షిపణి దాడులతో టెహ్రాన్ దద్దరిల్లిపోయింది. ఇరాన్ క్షిపణులు ఇజ్రాయెల్‌లో భారీ విధ్వంసం సృష్టిస్తున్నాయి. పశ్చిమాసియాలోని అమెరికా సైనిక, వైమానిక స్థావరాలు తదితరాల జోలికి రావొద్దని ఇరాన్‌ను ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. వాటిపై దాడులు చేస్తే కనీవినీ ఎరగని రీతిలో సైనిక శక్తిని ప్రయోగించి ఇరాన్‌ను తుడిచిపెట్టేస్తామని హెచ్చరించారు. తక్షణం దిగొచ్చి తమతో అణు ఒప్పందం చేసుకుంటేనే దాడులు తగ్గుముఖం పడతాయని పునరుద్ఘాటించారు.

**ఊపిరి సలపనివ్వని ఇజ్రాయెల్**
ఇరాన్‌కు ఏమాత్రం సమయమివ్వకుండా టెహ్రాన్, సమీప ప్రాంతాలపై డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్ విరుచుకుపడింది. టెహ్రాన్‌లో పౌర భవన సముదాయంపై దాడిలో 60 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 29 మంది చిన్నారులే! ఇప్పటిదాకా 406 మంది మరణించగా 700 మందికి పైగా గాయపడ్డారు. ప్రపంచంలోనే అతిపెద్ద 'ది సౌత్ పార్స్' సహజవాయువు ప్రాసెసింగ్ ప్లాంట్ దాడిలో దారుణంగా దెబ్బతింది. పర్షియన్ గల్ఫ్‌లో బుషెహర్ ప్రావిన్సులోని చమురుశుద్ధి కర్మాగారమూ మంటల్లో చిక్కుకుంది. షహ్రాన్ ఆయిల్ డిపోపైనా దాడులు జరిగాయి. ''ఆయుధాల ఉత్పత్తి కేంద్రాల నుంచి సిబ్బంది పారిపోండి. వాటిపై దాడులు చేయబోతున్నాం. అణు విద్యుత్కేంద్రాల సమీప ప్రాంతాల పౌరులూ పారిపొండి'' అని ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరించింది. ఇస్ఫహాన్ అణువిద్యుత్ కేంద్రంపై మరోసారి దాడులు చేసినట్టు ప్రకటించింది.

**క్షిపణులతో హోరెత్తించిన ఇరాన్**
ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. యుద్ధవిమానాల ఇంధన తయారీ కేంద్రాలపై మిసైళ్లు ప్రయోగించింది. హైఫా సిటీలో చమురుశుద్ధి కర్మాగారంపై దాడులు చేయడంతో పైప్, ట్రాన్స్‌మిషన్ లైన్లు దెబ్బతిన్నాయి. దాడుల్లో ఇప్పటిదాకా 14 మంది చనిపోయినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. 390 మందికి పైగా గాయపడ్డట్టు పేర్కొంది. టెల్అవీవ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని వరుసగా మూడోరోజు మూసేశారు. టెల్అవీవ్ వీధుల్లో కుప్పకూలిన భవనాలు, కాలిపోయిన కార్లు, బద్దలైన కిటికీలు, తలుపులూ దర్శనమిస్తున్నాయని అసోసియేటెట్ ప్రెస్ రిపోర్టర్ తెలిపారు. టెల్ అవీవ్‌కు దక్షిణాన బాట్‌యామ్ ప్రాంతంలోని 8 అంతస్తుల అపార్ట్‌మెంట్ క్షిపణి దాడుల్లో ధ్వంసమైంది. ఈ ఘటనలో ఏడుగురు చనిపోగా 35 మంది జాడ గల్లంతైంది. పలువురిని రెస్క్యూ బృందాలు శిథిలాల నుంచి కాపాడాయి. ఘటనాస్థలిని ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ సందర్శించారు. ఇరాన్ కావాలనే జనావాసాలపైనే దాడులు చేస్తోందని మండిపడ్డారు. దీనికి భారీమూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. యుద్ధం నేపథ్యంలో కుమారుడు అవ్‌నర్ వివాహ వేడుకను వాయిదా వేసుకుంటున్నట్టు నెతన్యాహూ వెల్లడించారు. అటు హమాస్, ఇటు ఇరాన్ దాడులతో దేశమంతా యుద్ధంలో మునిగి తేలుతుంతే ఇంట్లో పెళ్లి సంబరాలు చేసుకుంటారా అంటూ విమర్శలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.





తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# నిర్ధేశించిన గడువులోగా భూ సమస్యల పరిష్కారం

- 7,578 రెవెన్యూ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- ఐదు నక్షా గ్రామాల్లో శరవేగంగా భూ సర్వే
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై రైతులు చేసుకున్న దరఖాస్తులను నిర్ధేశించిన గడువు లోగా పరిష్కరించాలని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 3వ తేదీ నుంచి హైదరాబాద్ జిల్లా మినహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఇప్పటి వరకు 561 మండలాల్లో 7,578 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈసదస్సులు ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మానవతా దృక్పధంతో వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై అధికారులతో ఆదివారం నాడు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్టు 15వ తేదీనాటికి అన్ని భూ సమస్యలను పరిష్కరించాలని ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు.

గత పదేళ్ల కాలంలో భూ సమస్యలకు సంబంధించి రైతులు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. ధరణి చట్టం వచ్చాక తమ ప్రమేయం లేకుండానే రైతులు భూ సమస్యల్లో చిక్కుకున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ యంత్రాంగం ధరణి కారణంగా ఉత్సవ విగ్రహాల్లా మారిపోయారు. ప్రతిదానికి కోర్టు మెట్లు ఎక్కడమేతప్ప రైతుకు మరోదారి లేకుండా పోయింది. దాదాపు గత రెండు నెలలుగా భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దాదాపు 50 ప్రాంతాల్లో తాను స్వయంగా పాల్గొనడం జరిగిందని, ఆస దస్సుల్లో రైతులు తమ గోసను ఆవేదనతో చెప్పుకోవడం తనను ఎంతో బాధకు గురిచేసిందన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా రైతులకు మేలు చేసేలా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.

**శరవేగంగా భూ సర్వే**

రాష్ట్రంలో తరతరాలుగా సర్వే చేయని లేదా సర్వే రికార్డులు లేని ఐదు నక్షా గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన భూసర్వే శరవేగంగా సాగుతోందని మంత్రి పొంగులేటి తెలిపారు.

రాష్ట్రంలో నక్షా గ్రామాలను గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సర్వే చేపట్టడం జరిగిందన్నారు.

రాష్ట్రంలో 413 నక్షా గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా గత నెల మూడవ వారం నుంచి సర్వేను ప్రారంభించడం జరిగిందన్నారు.

రాష్ట్రంలో పైలెట్ గ్రామాలుగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్‌లో 422 ఎకరాలకు 337 ఎకరాల్లో సర్వే పూర్తయిందన్నారు. జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి (కొత్తది) గ్రామంలో 626 ఎకరాలకు 269 ఎకరాలు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ లోని 845 ఎకరాలకు 445 ఎకరాలు ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురులో 502 ఎకరాలకు 232 ఎకరాలు సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ లో 593 ఎకరాలకు 308 ఎకరాలలో సర్వే పూర్తయిందని తెలిపారు మొత్తం ఐదు గ్రామాల్లో 2988 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 1591 ఎకరాల్లో సర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు. మరో వారం పదిరోజుల్లో సర్వే ప్రక్రియను మొత్తం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

చిన్న వివాదాలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో భౌతికంగా ఈ సర్వే జరుగుతోందని మంత్రి వివరించారు. ఈ నూతన విధానాల వల్ల భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు







## రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా కలిసి పని చేయాలి....

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా కలిసి పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ అందరికీ ఒకేలా చట్టం ఉండేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తయారు చేసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయులను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడంతో పాటు ప్రజలకు రాజ్యాంగం ఔన్నత్యాన్ని చెప్పేందుకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్యం కోసం మన పూర్వీకులు చేసిన పోరాటాలు మర్చిపోవద్దని, స్వాతంత్ర్యం కంటే ముందు మన పరిస్థితి, రాజ్యాంగం లేకపోతే మన బ్రతుకు ఎలా ఉండేదో స్వేచ్ఛ ఉంటుందా వంటి పలు అంశాలను గుర్తుంచుకోవాలని, కేంద్రం ప్రస్తుతం రాజ్యాంగ స్ఫూర్తి మర్చిపోయి అధికారం మాత్రమే చేపట్టాలని ప్రాంతాలకు, మతాలకు చిచ్చుపెడుతూ అభివృద్ధిని విస్మరిస్తుందని, సామాన్య ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

- వారం రోజుల్లో రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు జమ
- తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలో ఆదివారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. బచ్చోడు గ్రామంలో బచ్చోడు నుండి ఉర్లగొండ డొంక వరకు రూ. 3 కోట్ల 15 లక్షలతో, రాజారాం గ్రామంలో రాజారాం నుండి జూపెడ వరకు రూ. 2 కోట్ల 42 లక్షలతో నిర్మించనున్న 2.2 కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్డు పనులకు, సోలిపురం గ్రామంలో సోలిపురం నుండి హలావత్ తండా వయా దర్గా వరకు రూ. కోటి 83 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి సోలిపురం గ్రామంలో ఉన్న హజ్రత్ మన్సూర్ షావలి దర్గాను దర్శించుకొని చాదర్ సమర్పించారు. కాకరవాయి గ్రామంలో పీక్యా తండా నుండి కాకరవాయి వరకు రూ. 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న 3 కిలో మీటర్ల మేర బీటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.... బచ్చోడు నుంచి ఉర్లగొండ డొంక వరకు 3.2 కిలో మీటర్ల మేర రూ. 3 కోట్ల 15 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 4 రోజులలో పని ప్రారంభించి, ప్రస్తుత సీజన్ ముగిసే లోపు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బచ్చోడు గ్రామంలో ఇప్పటి వరకు రూ. 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల ప్రభుత్వం గత పాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ రూ. 500 రూపాయల బోనస్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద రూ. 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని, రాబోయే వారం రోజుల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని అన్నారు. మన ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి 10 నెలల్లో రూ. 21 వేలకోట్ల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశలవారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్ఇ శ్రీనివాసాచారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం మండల ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## జిల్లాతో నాకెంతో ప్రత్యేక అనుబంధం

- సంగారెడ్డి కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న ప్రావీణ్య*
- కలెక్టరేట్ లో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా పని చేసిన ఈ ప్రాంతం తనకేంతో ప్రత్యేకమని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న పి.ప్రావీణ్య అన్నారు.

ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ గా పనిచేసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న పి.ప్రావీణ్య ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన బెంగళూరు తర్వాత ఎక్కువ కాలం ఉన్న ప్రాంతం ఇదేనని పేర్కొన్నారు. జీవితంలో ఈ ప్రాంతాన్ని ఎప్పుడు గుర్తుపెట్టుకుంటానని అన్నారు. మున్సిపల్ కమిషనర్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా అందరి సహకారంతో సమన్వయంతో పనిచేయడం పట్ల జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు క్రమం తప్పకుండా అధికారులతో సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉండడంతో తరచుగా తహసీల్దార్లు, ఎంపీడీవోలతో ఎక్కువ సమావేశాలు నిర్వహించామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు అన్ని విజయవంతంగా అమలు చేయడంలో అధికారులు, ఉద్యోగులు ఎంతో సహకరించారని పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాలు, సమావేశాలు అధికారులు, ఉద్యోగులతో విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రభుత్వ పథకాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడంలో అందరి సహకారం ఉందన్నారు.

తన దృష్టికి ఏ విషయం వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టేదన్నారు. మున్సిపల్ కమిషనర్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా దీర్ఘకాలం పనిచేసిన ఈ ప్రాంతాన్ని జీవితంలో ఎప్పుడు గుర్తుపెట్టుకుంటానని అన్నారు. ఎక్కడ ఉన్నా తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని అన్నారు. పరిపాలనలో జిల్లా ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, నాయకులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలు, అధికారులు, ఉద్యోగులు అభిమానాన్ని చూరగొనేలా పరిపాలన సాగించారని పేర్కొన్నారు. కలెక్టర్ ప్రావీణ్య తన పేరుకు తగ్గట్టుగానే పరిపాలన దక్షత ఉందన్నారు. వివిధ ఎన్నికల నిర్వహణను విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని కార్యక్రమాలు సాఫీగా సాగే విధంగా జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వర్తించారని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో విజయవంతంగా నిర్వర్తించారని తెలిపారు. అన్ని వర్గాలు ప్రజలు, డిపార్ట్మెంట్ లతో కలిసి పనిచేసి జిల్లాను అగ్రపథంలో నడిపించారని అన్నారు. భావి సర్వీస్ లోనూ ఉన్నత స్థాయికి చెరుకోవాలని ఆకాంక్షించారు.


ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ కలెక్టర్ గా జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా క్షేత్రస్థాయిలో అమలు చేశారని పేర్కొన్నారు.


ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రపథంలో నిలిపేందుకు కలెక్టర్ ప్రావీణ్య ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయా శాఖలను, అధికారులు, ఉద్యోగులను ముందుకు నడిపించారని అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా విశేష సేవలను అందించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ గా ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఆత్మీయ వీడ్కోలు సమావేశం అనంతరం వివిధ శాఖల అధికారులు, టీజీవో, టీఎన్జీవో, వివిధ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గజమాలలు, పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా అధికారి శ్రీనివాస్ కుమార్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, టీఎన్జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఇతర సంఘాల నాయకులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## తమ్మడపల్లి గ్రామంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**





స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జఫర్‌ఘడ్ మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన రడపాక రాజయ్య, ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారత రాష్ట్ర సమితిలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు ఆగబోయిన రాధిక రాజు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ శాసన సభ్యుడు తాటికొండ రాజయ్య సమక్షంలో కొత్తగా పార్టీలో చేరిన వారిని కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాటికొండ రాజయ్య మాట్లాడుతూ - "కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి కారణంగా అనేకమంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. రడపాక రాజయ్య చేరికతో బీఆర్ఎస్ పార్టీ జఫర్‌ఘడ్ మండలంలో మరింత బలోపేతం అవుతుంది. ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుల్లా చూసుకుంటూ పార్టీ బలపడేలా కృషి చేస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


## ధ్వని కాలుష్య నియంత్రణలో సహకరించండి - హనుమకొండ ట్రాఫిక్ శాఖ విజ్ఞప్తి




హనుమకొండ నగరంలో వాహన ధ్వని కాలుష్యం రోజు రోజుకూ ఆందోళనకరంగా మారుతోంది. ముఖ్యంగా 'బుల్లెట్' బైకులు మళ్లీ ఎక్కువగా రోడ్లపైకి రావడంతో ఈ సమస్య మరింత తీవ్రమైంది. గాఢనిద్రలో మునిగిపోయే అర్ధరాత్రి వేళల్లో రహదారులపై బైకుల శబ్దాలతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది.

బైకుల ఒరిజినల్ సైలెన్సర్లను తొలగించి, దుర్వినియోగ శబ్దాలు చేసే మారుపాటి సైలెన్సర్లు అమర్చే కేంద్రాలు నగరంలోని పలు ప్రాంతాల్లో బాగా పెరిగినట్టు గుర్తించారు. ఇది వాహన ధ్వని కాలుష్య నియంత్రణ చట్టానికి పూర్తిగా విరుద్ధమని, 1988 మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 190(2) ప్రకారం ఈ మార్పులు నిషేధించబడినవని ట్రాఫిక్ అధికారులు తెలిపారు.

పసిపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, ఇతర సాధారణ ప్రజానీకం ఈ ధ్వని కాలుష్యంతో తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. నగర జీవన రీతిలో రోజూ ఎదురయ్యే ఒత్తిళ్లతోపాటు, బైకుల శబ్దాల వల్ల మానసికంగా కూడా ప్రభావితమవుతున్నట్లు పలువురు నివేదిస్తున్నారు.




ఈ నేపథ్యంలో నగర వాసులందరూ ధ్వని కాలుష్య నియంత్రణకు పూర్తిగా సహకరించాలని హనుమకొండ ట్రాఫిక్ శాఖ కోరుతోంది. చట్టానికి అనుగుణంగా వాహనాలను నిర్వహించడంతో పాటు, శబ్ద పరిమితులకు లోబడి నడపాలని విజ్ఞప్తి చేసింది. తప్పుదారి పట్టిన వాహనదారులపై చర్యలు తప్పవని స్పష్టం చేసింది.



# ఎవ్వరినైనా తాకితే షాక్ కొడుతుందా..?

కొన్నిసార్లు మనం ఎవ్వరినైనా తాకినప్పుడు చేతిలో ఓ చిన్న విద్యుత్ షాక్ లాంటి అనుభూతి కలుగుతుంది. ఇది కొద్దిసేపు అసౌకర్యంగా ఉంటుంది. వెంటనే మనం చేతి స్పర్శను తొలగించేస్తాం. ఇది అందరికీ జరగదు. కొంతమందిలో మాత్రమే కనిపించే సమస్య ఇది. దీనికి కారణం ఏంటి అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? విటమిన్ బి12 తక్కువగా ఉండే వారికి ఈ రకమైన షాక్ అనిపించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ శరీరంలో ఎర్ర రక్త కణాల తయారీకి ఉపయోగపడుతుంది. అదే సమయంలో మన నరాల ఆరోగ్యానికి కూడా ఇది అవసరం. ఈ విటమిన్ తక్కువైతే నరాలు బాగా పని చేయలేవు. అందుకే స్పర్శ సమయంలో విద్యుత్ లాంటి అనుభూతి కలగవచ్చు. విటమిన్ బి12 శరీరంలో చాలా ముఖ్యమైన పనులు చేస్తుంది. ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరంలోని డిఎన్ఎ తయారీకి కూడా సహాయపడుతుంది. ముఖ్యంగా నరాల నిర్మాణంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విటమిన్ తక్కువగా ఉన్నప్పుడు నరాలు బలహీనంగా మారుతాయి. దీన్ని తగ్గించడానికి మాంసం, గుడ్లు, పాల సంబంధిత పదార్థాలు తినడం మంచిది. ఇవి విటమిన్ బి12ను సహజంగా అందిస్తాయి. మన శరీరంలోని నరాలు మెదడు నుండి శరీరంలోని వివిధ భాగాలకు సంకేతాలను పంపుతుంటాయి. ఇవి ఎక్కడైనా దెబ్బతిన్నా, ఇబ్బంది వచ్చినా ఆ సంకేతాలు తప్పగా పంపబడతాయి. దీని వల్ల షాక్ అనిపించవచ్చు. కొన్నిసార్లు సయాటికా వంటి నరాల సమస్యలు లేదా నరాలపై ఒత్తిడి పడటం కూడా కారణం కావచ్చు. వెనుక భాగంలో గాయం జరిగినా లేదా వెన్నెముకకు సంబంధించిన ఏదైనా ఇబ్బంది ఉన్నా ఈ సమస్య రావచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి ఈ షాక్ అనిపించడమే కాదు.. కొన్ని మందుల వల్ల కూడా నరాలపై ప్రభావం పడుతుంది. కొన్ని ఇన్ఫెక్షన్ల వల్ల కూడా నరాలకు ఇబ్బంది కలిగి స్పర్శ సమయంలో అసాధారణ స్పందన రావచ్చు. ఇతరులను తాకినప్పుడు చెయ్యిలో షాక్ అనిపిస్తే అది చిన్న సమస్యగా భావించొద్దు. ఇది మీ శరీరంలో కొంత లోపం ఉందని సూచించే సంకేతం కావచ్చు. విటమిన్ బి12 స్థాయిలను పరీక్షించుకోవడం చాలా ముఖ్యం. అవసరమైన ఆహారం తీసుకుంటే ఈ సమస్య తగ్గవచ్చు. ఎక్కువగా కొనసాగితే వైద్యుని సంప్రదించండి.



# టమాటా కేవలం కూరలకే కాదు.. ఆరోగ్యానికి మస్తు పని చేస్తుంది..!

టమోటా మనం ప్రతి రోజు కూరల్లో వాడే పదార్థం. కానీ దీని లో దాగిన ఆరోగ్య రహస్యాలు చాలా మందికి తెలియవు. తల నుంచి కాలి వరకు శరీరానికి టమోటా ఉపయోగపడుతుంది. ఇది కేవలం రుచికే కాకుండా ఆరోగ్యానికి కూడా సహాయకారి. టమోటా విటమిన్లు, ఖనిజాలు అధికంగా కలిగి ఉంటుంది. దీనిలో ఉండే పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. టమోటాలో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, విటమిన్ కె వంటి పదార్థాలు ఆరోగ్యానికి అవసరం. ఇవి ఇమ్యూనిటీని పెంచుతాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎముకలకు బలాన్నిస్తాయి. టమోటాలో లైకోపీన్ అనే పదార్థం గుండెను రక్షించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని హానికరమైన కొవ్వును తగ్గించడంలో ఉపయోగపడుతుంది. గుండె జబ్బులు, స్ట్రోక్, డయాబెటిస్ వంటి సమస్యల ముప్పు తగ్గుతుంది. ముఖ్యంగా ప్రతి వారం రెండుసార్లు టమోటా వాడటం గుండెకు మంచిది.టమోటాలో లూటిన్, బీటా కెరోటిన్ ఉండటం వల్ల కళ్ళకు మేలు జరుగుతుంది. వయస్సు పెరిగినప్పుడు వచ్చే కంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. కంటి చూపు మెరుగుపడుతుంది. మాక్యులర్ డిజెనరేషన్ అనే కంటి సమస్య రాకుండా నివారిస్తుంది. టమోటా శరీరంలో జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఫ్రీ రాడికల్స్ వల్ల జరిగే హానిని తగ్గిస్తుంది. ఇవి కొలెస్ట్రాల్‌పై ప్రభావం చూపకుండా అడ్డుకుంటుంది. దాంతో గుండె సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుతుంది.2017లో చేసిన పరిశోధన ప్రకారం టమోటా తినడం వల్ల శరీరంలో కెరోటినాయిడ్లు పెరుగుతాయి. ఇవి సూర్యుడి కిరణాల వల్ల వచ్చే చర్మ సమస్యలను తగ్గిస్తాయి. ఇలా టమోటా చర్మాన్ని క్యాన్సర్ వంటి రోగాల నుంచి కాపాడుతుంది.2019లో టోక్యోలో చేసిన పరిశోధన ప్రకారం ఉప్పు లేకుండా చేసిన టమోటా రసం తాగితే రక్తపోటు తగ్గుతుంది. దాదాపు 500 మంది వ్యక్తులపై చేసిన పరీక్షల్లో ఇది ఋజువైంది. అందులో 94 మందికి రక్తపోటు ఉన్నా మందులు వాడకుండానే టమోటా రసం తాగడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. చెడు కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. ఆ అధ్యయనంలో 125 మందికి చెడు కొలెస్ట్రాల్ స్థాయి గణనీయంగా తగ్గినట్టు గుర్తించారు. టమోటా రసాన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల హృదయ సంబంధిత ప్రమాదాల ముప్పు తగ్గుతుంది. టమోటా కేవలం వంటకాల్లో రుచి కోసం మాత్రమే కాదు.. ఆరోగ్యాన్ని కాపాడే సహజ ఔషధంగా తీసుకోవచ్చు. ప్రతి రోజు కొంచెం టమోటా తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. ఇది తక్కువ ఖర్చుతో వచ్చే ఆరోగ్య రహస్యం.



# ఇంట్లోనే ఆరోగ్యాన్ని పాడుజేసే వస్తువులు ఉన్నాయి..!

మన ఇంట్లో మనం రోజూ ఉపయోగించే కొన్ని వస్తువులు మన ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. వాటి గురించి, వాటి వల్ల కలిగే నష్టాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ఇంట్లో ఉన్న వస్తువులపై కాస్త శ్రద్ధ వహిస్తే చాలా పెద్ద ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. ఇంట్లో మంచి వాసన కోసం కొవ్వొత్తులు వెలిగించడం సర్వసాధారణం. అయితే వీటిలో ఉండే ఫ్తాలేట్ అనే రసాయనం శరీరంలోని హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. అంతేకాకుండా కొవ్వొత్తులు శ్వాసకోశ సమస్యలకు దారితీయవచ్చు. మార్కెట్లో దొరికే చాలా కొవ్వొత్తులు పారాఫిన్ మైనంతో తయారవుతాయి.. ఇది ఆరోగ్యానికి హానికరం. అందుకే సహజ పదార్థాలతో తయారైన కొవ్వొత్తులను ఎంచుకోవడం మంచిది.వంటింట్లో కూరగాయలు కట్ చేయడానికి చాలా మంది ప్లాస్టిక్ కటింగ్ బోర్డులను ఉపయోగిస్తారు. వీటిని పదే పదే వాడటం వల్ల చిన్న చిన్న మైక్రోప్లాస్టిక్ ముక్కలు ఆహారంలోకి చేరతాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించి కాలక్రమేణా ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. కాబట్టి చెక్కతో తయారైన కటింగ్ బోర్డులు వాడటం ఆరోగ్యానికి మంచిది. నాన్ స్టిక్ పాన్ లపై గీతలు పడినప్పుడు వాటిలో ఉండే ఞాఖీA (ఞావతీ ఇఅస ఞాశీశ్రీవ టశ్రీబశీతీశీఇశ్రీసవశ్రీ ఞాబపర్ఇఅషవం) అనే రసాయనం ఆహారంలో కలుస్తుంది. ఇది అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ పెరగడం, గర్భం ధరించడంలో సమస్యలు, కొంతమంది మహిళల్లో ప్రత్యుత్పత్తి వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అందుకే స్టెయిన్ లెస్ స్టీల్ లేదా ఐరన్ తో తయారైన పాన్ లు వాడటం ఉత్తమం. ప్లాస్టిక్ డబ్బాల్లో ఉండే బీపీఏ, ఫ్తాలేట్, సీసం, కాడ్మియం, పాదరసం వంటి రసాయనాలు చాలా ప్రమాదకరమైనవి. ఇవి హార్మోన్ల మార్పులకు కారణమవుతాయి. కొన్ని సందర్భాల్లో గుండె సంబంధిత సమస్యలకు కూడా దారితీయవచ్చు. అందుకే స్టీల్ లేదా గాజు డబ్బాలను ఉపయోగించడం శ్రేయస్కరం. చాలా మంది ఇప్పటికీ పాత వంటపాత్రలను వాడుతుంటారు. అయితే పాత పాత్రల్లో సీసం అనే పదార్థం ఉండే అవకాశం ఉంది. ఇది చిన్నపిల్లల్లో మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. అలాగే మూర్ఛలు, ఏకాగ్రత లోపం వంటి సమస్యలకు కారణమవుతుంది. కాబట్టి పాత వంటపాత్రలను తీసివేసి కొత్తవి వాడటం మంచిది. ప్లాస్టిక్ వస్తువుల వాడకం వల్ల మైక్రోప్లాస్టిక్ అనే సూక్ష్మ రేణువులు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇవి గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. మైక్రోప్లాస్టిక్ లు కంటికి కనిపించనప్పటికీ అవి శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. అందుకే ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. ఇంట్లో వాడే వస్తువులను ఎంపిక చేసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. సహజ పదార్థాలతో తయారైన వస్తువులు ఆరోగ్యానికి మంచివి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మైక్రోప్లాస్టిక్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యల నుంచి మనం బయట పడవచ్చు. మన ఇంట్లో ఉన్న వస్తువులపై కాస్త శ్రద్ధ వహిస్తే చాలా పెద్ద ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. ప్రతి ఒక్కరూ ఇంట్లో ఏ వస్తువు ఉపయోగిస్తున్నారో తెలుసుకోవాలి.. అవసరమైతే వాటిని ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలతో మార్చుకోవాలి.

# మెడనొప్పితో బాధపడుతున్నారా..?

రోజూ మనలో చాలా మందికి మెడ నొప్పి సమస్య ఎదురవుతుంది. ముఖ్యంగా కంప్యూటర్ ముందు ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగుల్లో ఈ నొప్పి సాధారణంగా కనిపిస్తుంది. కొందరికి తేలికపాటి నొప్పి ఉన్నా, మరికొందరికి అది తీవ్రంగా ఉండి పని చేయలేని స్థితికి దారి తీస్తుంది. రోజూ చేసే పనులు, సరిగా లేని భంగిమ, ఎక్కువసేపు కూర్చోవడం, ఎత్తైన దిండు వాడటం, నిద్ర లేకపోవడం, గాయాలు, వెన్నెముక సంబంధిత సమస్యలు, బరువులు ఎత్తడం వంటివి మెడ నొప్పికి కారణం కావచ్చు. అకస్మాత్తుగా వచ్చిన కండరాల నొప్పులు కూడా ఈ సమస్యను పెంచుతాయి. మెడ నొప్పి తేలికపాటిది కావచ్చు. కొన్ని సందర్భాల్లో మాత్రం తీవ్రమైన స్థాయికి వెళ్తుంది. మెడ కదలడంలో ఇబ్బంది, బిగుసుకుపోవడం, కత్తిపోటులాంటి నొప్పి అనుభూతి, తల కదిలించేటప్పుడు అసౌకర్యం, భుజం నుంచి చేతులకూ వ్యాపించే నొప్పి, తిమ్మిర్లు, బలహీనత వంటి లక్షణాలు కనిపించవచ్చు. నిరంతరంగా నొప్పి ఉంటే డాక్టర్ ను కలవడం అవసరం. అయితే చిన్నపాటి లక్షణాలకు ఇంట్లోనే పరిష్కారాలు అందుబాటులో ఉన్నాయి. మెడకు హాట్ ప్యాక్ లేదా ఐస్ ప్యాక్ వేయడం వల్ల మంచి ఉపశమనం కలుగుతుంది. వేడి నీరు కండరాలను సడలించి రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. ఐస్ వాడటం వల్ల నొప్పి తగ్గుతుంది. బట్టలో ఐస్ క్యూబ్స్ పెట్టి వాడవచ్చు. వేడి నీటిలో తడిపిన బట్టను మెడపై పెట్టడం ద్వారా కూడా ఉపశమనం పొందవచ్చు.నెమ్మదిగా మెడను కదిలించడం, వంచడం, చుట్టేసేలా కదలికలు చేయడం వల్ల కండరాలు బలపడతాయి. ఈ వ్యాయామాలు ఎటువంటి ఒత్తిడి లేకుండా నెమ్మదిగా చేయాలి. నొప్పి ఎక్కువగా ఉంటే ఫిజియోథెరపిస్ట్ ను సంప్రదించడం మంచిది.



మెడ నొప్పిని తగ్గించుకోవడానికి కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలి. నిద్ర పోతున్నప్పుడు ఎత్తైన దిండు వాడటం మానేయాలి. పని చేస్తున్నప్పుడు మధ్యమధ్యలో కాసేపు నిలబడటం మంచిది. అలాగే మీరు కూర్చునే కుర్చీ సౌకర్యవంతంగా ఉందో లేదో చూసుకోండి, మెడపై అనవసరమైన ఒత్తిడి పడకుండా జాగ్రత్తపడండి. వేసవిలో ఎక్కువ ద్రవ పదార్థాలు తీసుకోవాలి, నీరు ఎక్కువగా తాగడం వల్ల వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం మెడ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మెడ నొప్పి సాధారణ సమస్య అయినా ఎక్కువ రోజులు కొనసాగితే తప్పకుండా డాక్టర్ ను కలవాలి. ఇంట్లో అనవసరంగా పరీక్షలు చేయకుండా నేరుగా నిపుణుడిని సంప్రదించాలి. నొప్పికి అసలు కారణం తెలుసుకొని సరైన చికిత్స పొందడం అవసరం. సమయానికి తీసుకునే జాగ్రత్తలు మిమ్మల్ని తీవ్రమైన సమస్యల నుండి కాపాడుతాయి.

# తేలు కరిస్తే వెంటనే ఇలా చేయండి.. లేకుంటే ప్రమాదమే..!



ప్రతి సంవత్సరం దాదాపు 3,000 మంది తేలు కాటుతో చనిపోతున్నారు. ఇందులో చిన్న పిల్లలే 80 శాతం మంది ఉంటారు. తేలు కాటు అంటే చిన్న విషయం కాదు. ఇది శరీరంపై చాలా తీవ్రమైన ప్రభావం చూపుతుంది. తేలు తనకు ప్రమాదం అనిపించినప్పుడు కుట్టి విషాన్ని వదిలేస్తుంది. ఇది చిన్న జంతువులకు ప్రాణాలను తీసేంత ప్రమాదకరం. మనుషులకు మాత్రం తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. కుట్టిన చోట తిమ్మిర్లు, వాంతులు లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ నొప్పి రెండు రోజుల వరకు కూడా ఉండే అవకాశం ఉంది.తేలు మనుషులపై కావాలని దాడి చేయదు. దానికి ప్రమాదం అనిపించినప్పుడు మాత్రమే కుడుతుంది. తేలు ఎక్కువగా బూట్ల లోపల, మంచం కింద, మూసివున్న ప్రదేశాల్లో దాక్కుంటుంది. మనం తెలియకుండా వాటిని తాకినప్పుడు అవి కుడుతాయి. తేలు కనిపించే ప్రాంతాల్లో చాలా జాగ్రత్తగా ఉండాలి. పాదాలు పెట్టే ముందు చుట్టూ చూడాలి. తేలు కనిపిస్తే చేతులతో తాకకూడదు. చేతి గ్లౌజ్ లు ధరించడం మంచిది. రాత్రిళ్లు పడుకునే ముందు మంచం కింద కూడా చూడాలి. చిన్న పొరపాటు వల్ల కూడా ప్రమాదం జరగవచ్చు. తేలు కాటుకు గురైన వ్యక్తికి ఒక్కసారిగా శరీరంలో మార్పులు వస్తాయి. ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది. తల తిరుగుతుంది, ఛాతీ నొప్పి కూడా ఉంటుంది. చిన్న పిల్లల్లో ఇది మరింత ప్రమాదకరం. కండరాల నొప్పులు, నిద్రలేమి, కళ్ళు అదురడం, ఆందోళన, చెమటలు లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటివి కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి. తేలు కుట్టిన వెంటనే నొప్పి తగ్గించడానికి ఆ ప్రాంతాన్ని బట్టతో కట్టాలి. అంతేకాదు భయపడకుండా వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి. రక్షణ కోసం చేతి తొడుగులు, బూట్లు వేసుకోవడం చాలా ముఖ్యం. తేలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి. పొదల మధ్య, రాళ్ళ కింద, చెట్ల దగ్గర రాత్రిపూట తిరగకూడదు. ఇంట్లో కూడా తేలు దూరకుండా శుభ్రంగా ఉంచాలి. పాత వస్తువుల దగ్గర తాకేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## హైదరాబాద్ విశాఖలో కివీస్ మ్యాచ్‌లు

వచ్చే ఏడాది జనవరిలో మూడు వన్డేలు, ఐదు టీ20లలో భారత్‌న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. జనవరి 11 నుంచి 31 వరకు సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో భాగంగా జనవరి 11న జరిగే తొలి వన్డేకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్నట్టు తెలిసింది. రెండో వన్డే రాజ్‌కోట్ (జనవరి 14), మూడో వన్డే ఇండోర్ (జనవరి 18), తొలి టీ 20 నాగ్‌పూర్ (జనవరి 21), రెండో టీ20 రాంచి (జనవరి 23), మూడో టీ20 గువాహటి (జనవరి 25), నాలుగో టీ 20 విశాఖపట్నం (జనవరి 28), ఐదో టీ20 తిరువనంతపురం (జనవరి 31)లో జరగనున్నట్టు సమాచారం.

ప్రపంచ చాంపియన్‌షిప్ పోటీల్లో

## జ్యోతి, చికిత ఎంపిక

స్టార్ ఆర్చర్లు వెన్నం జ్యోతి సురేఖ, బొమ్మదేవర ధీరజ్ (ఆంధ్రప్రదేశ్), తనిపర్తి చికిత (తెలంగాణ) ప్రపంచ కప్ స్టేజ్–4 టోర్నీ, ప్రపంచ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే భారత జట్టుకు ఎంపికయ్యారు. భారత ఆర్చరీ సంఘం (ఏఏఐ) ఆధ్వర్యంలో ఇక్కడ నిర్వహించిన జాతీయ సెలక్షన్ ట్రయల్స్‌లో పలువురు స్టార్ ఆర్చర్లకు నిరాశ ఎదురైంది. ఒలింపియన్ అతాను దాస్, ప్రపంచ ఏడో ర్యాంకర్ అభిషేక్ వర్మ, ఈ ఏడాది ప్రపంచకప్ టోర్నీల్లో మూడు పతకాలు నెగ్గిన మధుర ట్రయల్స్‌లో విఫలమయ్యారు.




# భారత్-ఇంగ్లండ్ టెస్టు సిరీస్ ముందుగా సర్ఫరాజ్ ఖాన్ సెంచరీతో మెరుపులు




భారత్‌ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు మరో నాలుగు రోజుల్లో తెరలేవనుంది. ఇప్పటికే ఇంగ్లండ్‌పై గడ్డపై అడుగు పెట్టిన భారత జట్టు తమ అస్త్రశాస్త్రాలను సిద్ధం చేసుకుంటుంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది.
కాగా ఈ సిరీస్ సన్నహాకాల్లో భాగంగా బెకింగ్‌హమ్ వేదికగా భారత సీనియర్ జట్టు భారతఎ టీమ్‌తో ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లో తలపడతుతోంది. అయితే ఈ మ్యాచ్‌లో భారతఎకు ప్రాతినిథ్యం వహిస్తున్న మిడిలార్డర్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ సెంచరీతో మెరిశాడు.
బీసీసీఐ వర్గాల సమాచారం..ప్రకారం రెండో రోజు ఆటలో సర్ఫరాజ్ టీ20 తరహాలో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. 76 బంతుల్లో 15 ఫోర్లు, రెండు సిక్సర్లతో 101 పరుగులు చేశాడు. తర్వాత ఇతరులకు బ్యాటింగ్ ప్రాక్టీస్ ఇవ్వాలనే ఉద్దేశంతో రిటైర్ అయ్యాడు. కాగా ఇంగ్లండ్ సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో సర్ఫరాజ్ ఖాన్‌కు చోటు దక్కలేదు. అతడు స్థానంలో కరుణ్ నాయర్‌కు అవకాశమిచ్చారు.
కానీ సర్ఫరాజ్ ఇప్పుడు తన అద్భుత ప్రదర్శనతో సెలక్టర్లకు గట్టి సమాధానమిచ్చాడు. బీసీసీఐ ఛీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, నేషనల్ క్రికెట్ అకాడమీ (NCA) హెడ్ వీవీయస్ లక్ష్మణ్ ముందే సర్ఫరాజ్ ఈ సెంచరీ సాధించినట్లు తెలుస్తోంది. అంతకుముందు ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా ఈ ముంబైకర్ 92 పరుగులు చేశాడు.
ఈ క్రమంలో సర్ఫరాజ్‌ను భారత జట్టుతో పాటు ఇంగ్లండ్‌లోనే ఉంచే అవకాశముంది. ఇక ఈ ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లో భారత సీనియర్ జట్టు 459 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్, కేఎల్ రాహల్ హాఫ్ సెంచరీలతో మెరిశారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా ఎ జట్టు 6 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ 45 పరుగులు చేయగా.. వాషింగ్టన్ సుందర్ 35, శార్దుల్ ఠాకూర్ 19 పరుగులు చేశారు.

# భారత్‌కు ఆరో ఓటమి..




ఎఫ్ఐహెచ్ యూరోపియన్ అంచెలో భారత హాకీ జట్టు అపజయాల పరంపర కొనసాగుతున్నది. ఆదివారం భారత జట్టు.. 23 తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడింది. మాజీ సారథి మన్‌ప్రీత్ సింగ్ తన కెరీర్‌లో 400వ మ్యాచ్ ఆడినా అతడికి ఆ ఆనందం కూడా మిగల్లేదు. మ్యాచ్‌లో మూడో నిమిషంలోనే సంజయ్ తొలి గోల్ కొట్టి భారత్‌ను ఆధిక్యంలోకి తెచ్చాడు. కానీ ఆస్ట్రేలియా ఆటగాడు టిమ్ బ్రాండ్ (4వ ని.), బ్లేక్ గోవర్స్ (5వ ని.) రెండు నిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్ చేసి ఆధిపత్యాన్ని కొనసాగించారు.
అదే ఊపులో కూపర్ బర్న్స్ (18వ ని.) మరో గోల్ కొట్టడంతో ఆ జట్టు 31 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆట 27వ నిమిషంలో వరుసగా రెండు పెనాల్టీ కార్నర్ అవకాశాలు వచ్చినా భారత్ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైంది. కానీ 36వ నిమిషంలో దిల్‌ప్రీత్ గోల్ కొట్టి ప్రత్యర్థి ఆధిక్యాన్ని తగ్గించాడు. అయితే ఆ తర్వాత భారత్.. గోల్ కొట్టకపోవడంతో ఓటమి తప్పలేదు.
ఈనెల 21న భారత్.. బెల్జియంతో తలపడనుంది. మహిళల హాకీ జట్టు సైతం వరుస పరాభావాలతో సతమతమవుతున్నది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్.. 12తో ఆస్ట్రేలియా చేతిలోనే ఓడింది. మూడు రోజుల వ్యవధిలోనే ఆస్ట్రేలియా చేతిలో భారత్‌కు ఇది వరుసగా రెండో ఓటమి.

# డబ్ల్యూటీసీ ఫైనల్‌లో స్లెడ్జింగ్‌కి పాల్పడిన ఆస్ట్రేలియా

## సఫారీ సారథి బవుమా భావోద్వేగం





డబ్ల్యూటీసీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా ఏకాగ్రతను దెబ్బతీసేందుకు ఆస్ట్రేలియా తనకు అచ్చొచ్చిన 'స్లెడ్జింగ్'నే నమ్ముకున్నది. ఈ విషయాన్ని స్వయంగా సఫారీ సారథి బవుమానే వెల్లడించాడు. మార్క్‌్రమ్‌బవుమా జోడీ దక్షిణాఫ్రికా విజయాన్ని ఖరారు చేస్తున్న సమయంలో ఇక చేసేదేమీ లేక కంగారూలు తమకు వెన్నెతో పెట్టిన విద్య అయిన స్లెడ్జింగ్‌కు దిగారని అతడు ఆరోపించాడు.
మ్యాచ్ అనంతరం బవుమా మాట్లాడుతూ.. 'మేం బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఆ భయంకరమైన పదాన్ని (చోకర్స్) విన్నాం. మేం ఇక్కడికి (లార్డ్‌స్‌కు) ఎంతో నమ్మకంతో వచ్చాం. మాపై ఎన్నో సందేహాలు. కానీ మా ఆటతీరు, ఈ గెలుపు వాటన్నంటినీ పటాపంచలు చేసింది. ఇది మా దేశానికి ఎంతో స్ఫూర్తినిస్తుందని నేను ఆశిస్తున్నా' అని అన్నాడు. దక్షిణాఫ్రికా సారథిగా ఉండటం అత్యంత సవాల్‌తో కూడుకున్నదని అతడు అన్నాడు. 'దక్షిణాఫ్రికా జట్టుకు సారథిగా ఉండటం అంత సులభం కాదు. ఎన్నో త్యాగాలు, ఎంతో నిరాశ అలుముకున్న సందర్భంలో మేం ఐసీసీ ట్రోఫీ గెలవడానికి అర్హులమని అనిపించింది' అని తెలిపాడు. ఈ విజయంతో తాను జట్టులో ఒక నల్లజాతి క్రికెటర్‌గానే కాకుండా అంతకుమించిన గుర్తింపును దక్కించుకున్నానని బవుమా భావోద్వేగంగా మాట్లాడాడు.

# శేఖర్ కమ్ముల నమ్మకానికి గౌరవం




'శేఖర్ కమ్ముల తాను నమ్మిన సిద్ధాంతానికి ఏం అడ్డొచ్చినా, ఎంత ఆశ చూపినా, ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఒక్క ఇంచ్ కూడా పక్కకు జరగరు. తాను నమ్మిన సిద్ధాంతాల పైనే సినిమాలు తీస్తారు. శేఖర్ ఇండస్ట్రీకి వచ్చిన పాతిక సంవత్సరాల్లో అలానే ఉన్నారు. అలాంటి సినిమాలే తీశారు. ఆయన అలానే ఉండాలని మేం కోరుకుంటున్నాము'' అని ప్రముఖ దర్శకుడు రాజమౌళి అన్నారు. నాగార్జున, ధనుష్ హీరోలుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కుబేర'. రష్మికా మందన్నా హీరోయిన్.
సునీల్ నారంగ్, పుస్కూరు రామ్మోహన్ రావు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన 'కుబేర' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరైన దర్శకుడు రాజమౌళి ఈ చిత్రం ట్రైలర్, బిగ్ టికెట్‌స్‌ను లాంచ్ చేశారు. ఈ వేదికపై ఇంకా రాజమౌళి మాట్లాడుతూ – ''ట్రాన్స్ ఆఫ్ కుబేర' చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమాలో రిచ్, పూర్ ప్రపంచాలను ఎలా కలిపారు? నాగార్జున, ధనుష్‌గార్లను ఏ విధంగా తీసుకొచ్చారు? వీరి మధ్య డ్రామా ఎలా ఉండబోతుందన్న నాకు ఈ సినిమా ట్రైలర్ ఇంకా ఆసక్తిని పెంచింది'' అని అన్నారు.
నాగార్జున మాట్లాడుతూ – ''కుబేర' శేఖర్ కమ్ముల సినిమా. 'మాయా బజార్'లో ఎన్టీఆర్‌గారు హీరోనా? ఏయన్నార్‌గారు హీరోనా? ఎస్వీ రంగారావుగారు హీరోనా? సావిత్రిగారు హీరోనా? కాదు... కేవీ రెడ్డిగారు హీరో. అలా.. 'కుబేర' సినిమాకు శేఖర్ కమ్ముల హీరో. ఈ సినిమా కథ చెప్పగానే శేఖర్ కమ్ముల కోసం ఒప్పుకున్నాను. ఎన్ని సంవత్సరాలైనా మీ (అభిమానులు) ప్రేమ, ఇలానే ఉంది. నేను ఏ పాత్రలు చేసినా అప్రిషియేట్ చేస్తున్నారు. మీరు ఉన్నంతవరకు ఏఎన్ ఆర్ లివ్స్ ఆన్ '' అని చెప్పారు.
ధనుష్ మాట్లాడుతూ– ''కుబేర' సినిమా కోసం శేఖర్ కమ్ములగారు ఎంతో కష్టపడ్డారు. నాగార్జునగారితో మంచి లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్. మ్యాన్ ఆఫ్ క్లాస్. నాగార్జునగారు, నేను, రష్మికల కంటే... ఫీల్డ్‌లో ఎక్కువగా డైరెక్షన్ టీమ్ కష్టపడింది. 'కుబేర' సినిమాలో రెండు ప్రపంచాలను చూస్తారు'' అన్నారు.
శేఖర్ కమ్ముల మాట్లాడుతూ– ''నా ప్రతి సినిమాకు చెబుతుంటాను... సరస్వతీ దేవి తలదించుకోకుండా ఉంటే చాలని. కానీ 'కుబేర' సినిమాను సరస్వతీ దేవి తల ఎత్తుకుని చూస్తుంది.
ఈ సినిమా నేపథ్యం ముంబై. తెలుగు, తమిళ భాషల్లో షూట్ చేశాం. నిజమైన పాన్ ఇండియా మూవీ 'కుబేర'. కథ విషయంలో చైతన్య పింగళి సపోర్ట్ ఉంది. 'శివ' సినిమా టైమ్‌లో నాగార్జునగారి ఆటోగ్రాఫ్ తీసుకున్నాను. 'కుబేర' కోసం ఏమైనా చేస్తానన్నారు. ఈ సినిమాలోని బిచ్చగాడు క్యారెక్టర్ కోసం ధనుష్ సన్నబడ్డాడు. సినిమా కోసం రష్మిక ఎంతైనా కష్టపడతారు. దేవిశ్రీ నిజమైన రాక్‌స్టార్. మంచి మ్యూజిక్ ఇచ్చాడు'' అన్నారు.
''కుబేర' గేమ్‌ను లాంచ్ చేయబోతున్నాం. హిందీ, ఇతర ఏరియాల్లో 'కుబేర' రిలీజ్‌కు అసోసియేట్ అవ్వడం హ్యాపీగా ఉంది'' అన్నారు 'ముగాఫే' ప్రతినిధులు మనీష్, విపుల్. అమిగోస్ క్రియేషన్స్ ప్రతినిధి నాగేశ్వరరావు, కొరియోగ్రాఫర్ జావేద్, ఫైట్ మాస్టర్ శ్రీధర్, లిరిక్ రైటర్స్ భాస్కరభట్ల, నందకిశోర్, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి మాట్లాడారు. ఆదిత్య మ్యూజిక్ ప్రతినిధి నిరంజన్ పాల్గొన్నారు.




# 'రూ.500తో ముంబయికి వచ్చాను... తిరస్కరణలే నాకు బలాన్నిచ్చాయి

'లోఫర్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యింది బాలీవుడ్ అందాల తార దిశా పటాని. వైవిధ్యమైన కథలతో కుర్రకారుని ఉర్రూతలూగించే ఈ భామ.. తన మొదటి సినిమా అనుభవాలను ఓ సందర్భంలో గుర్తుచేసుకుంది. "ఎన్నో ఆశలతో కేవలం రూ.500లతో ముంబయికి వచ్చాను. చాలా ఆడిషన్లకు వెళ్లేదాన్ని. ఎక్కువగా టీవీ వాణిజ్య ప్రకటనల కోసం వెళ్లాను. ఈ క్రమంలో ఒక సినిమాకు సంతకం చేశాను. అదే నా మొదటి చిత్రం. అది ప్రారంభం కావడానికి ముందే నన్ను తొలగించారు. నా స్థానంలో వేరొకర్ని తీసుకున్నారు. ఈ విషయంలో నేనేం బాధపడలేదు. కానీ ప్రతీదీ జరగడానికి ఒక కారణం ఉంటుంది. తిరస్కరణలే నన్ను మరింత బలంగా చేస్తాయని నమ్ముతుంటా" అని ఆనాటి సంగతులను పంచుకుంది దిశా. ప్రస్తుతం ఈమె ఖాతాలో 'హోలీగార్డ్స్', 'వెల్‌కమ్ టు ది జంగిల్' చిత్రాలున్నాయి.

## సెట్‌లో భారీ ప్రమాదం..

కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి స్వయం దర్శకత్వంలో రాబోతున్న లేటెస్ట్ సినిమా 'కాంతార: చాప్టర్ 1'. అయితే షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ సెట్‌లో వరుస విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇక ఇటీవల రిషబ్ శెట్టికి కూడా ప్రమాదం జరగాల్సి ఉండగా.. అలర్ట్ అయిన టీమ్ కాపాడినట్లు పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ప్రమాదంలో రిషబ్ శెట్టికి ఏమైనా జరిగిందా అని అభిమానులు కంగారు పడుతున్నారు.
తాజాగా, ఈ విషయంపై నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఆదర్శ్ స్పందించి క్లారిటీ ఇచ్చాడు. ''ఆ వార్తల్లో నిజం లేదు. షూటింగ్ జరుగుతున్న జలాశయం వల్ల మేము ఒక సెట్ వేశాం. గాలి వల్ల అది పాడైపోయింది. కానీ ఈ ఘటన జరిగినప్పుడు సెట్‌లో ఎవరూ లేరు. షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. చిత్రీకరణ జరిగే ప్రాంతంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం. గజ ఈతగాళ్లు, స్కూబా డైవర్స్ సమక్షంలో షూట్ జరుగుతోంది'' అని చెప్పుకొచ్చారు.





## నితిన్ 'తమ్ముడు' ఫస్ట్ సింగిల్ ప్రకటన.. జూన్ 17న విడుదలకు సిద్ధం

నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్న ప్రస్టేజియస్ మాస్ ఎంటర్టైనర్ 'తమ్ముడు'. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రధారులు. జూలై 4న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఆదివారం ఈ సినిమా ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'భూ అంటే భూతం..' అంటూ సాగే ఈ పాటను ఈ నెల 17న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయబోతున్నట్టు ఆదివారం ఓ ప్రకటన ద్వారా వారు తెలిపారు.
తన మేనకోడల్ని ఆడిస్తూ హీరో పాడే ఈ పాట సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని, సంగీత దర్శకుడు అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి ఈ పాటను ఆకట్టుకునేలా పాడారని మేకర్స్ తెలిపారు. స్వసిక విజయన్, బేబీ శ్రీరామ్‌దిత్య తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కేవీ గుహన్, నిర్మాణం: శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in